విలేఖరులు కావలెను

రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.

(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)

పూర్తి వివరములకు సంప్రదించగలరు: 6281086394

ఎడిటర్ చల్లా శ్రీకాంత్



రాయల్ జర్నలిజం

RNI : APBIL/2023/86665

ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 151 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | గురువారం 20 జూన్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 151 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 20 THUSDAY JUNE 2024 | PAGES : 8 | Rs :2-00


# సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ పరిశోధన విద్యార్థులు అందిపుచ్చుకోవాలి

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 19 : దేశంలో వ్యవసాయ ఉత్పాదకత, వనరుల వినియోగాన్ని పెంచడానికి కృత్రిమ మేధస్సు, డ్రోన్, రిమోట్ సెన్సింగ్ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ పరిశోధన విద్యార్థులు అందిపుచ్చుకోవాలని ఏపీ రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ అన్నారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 56వ వార్షిక స్నాతకోత్సవం బాపట్లలోని వ్యవసాయ కళాశాలలోని డా.. బి. వి. నాథ్ ఆడిటోరియంలో బుధవారం ఘనంగా జరిగింది. స్నాతకోత్సవానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ ఎస్ అబ్దుల్ నజీర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధులుగా సెక్రటరీ మరియు డైరెక్టర్ జనరల్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ డా%××% హిమాన్షు పాఠక్ పాల్గొన్నారు. ఉపకులపతి డా.. ఆర్. శారద జయలక్ష్మి దేవి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. యూనివర్సిటి అధికారులు, అకడమిక్ కౌన్సిల్ సభ్యులు, పూర్వ గౌరవ ఉపకులపతులు, ఆహ్వానితులు, 2022-23 లో పట్టభద్రులై



డిగ్రీ సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థినీ విద్యార్థులు మరియు వారి తల్లితండ్రులు, అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు. ఈ స్నాతకోత్సవంలో 1576 విద్యార్థినీ, విద్యార్థులు (1319 అండర్ గ్రాడ్యుయేట్, 193 పోస్ట్ గ్రాడ్యుయేట్ తో సహా 64 పి.హెచ్ డి) డిగ్రీ సర్టిఫికెట్లను అందజేశారు. వీరిలో 895 మరియు 681 పరోక్షంగా అందుకున్నారు. 1964లో విశ్వవిద్యాలయం ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు (నేటి గ్రాడ్యుయేట్లతో సహా), 35,245 అండర్ గ్రాడ్యుయేట్లు మరియు 11,446 పోస్ట్ గ్రాడ్యుయేట్లు (పిహెచ్డితో సహా)మొత్తం 46,691 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని ఉప కులపతి ప్రకటించారు. అగ్రికల్చరల్ సైన్సెస్ లో అత్యుత్తమ





పరిశోధనలకు గాను డాక్టర్ ఎం.వి. రెడ్డి జాతీయ అవార్డు-2023 మరియు వి. రామచంద్రరావు జాతీయ పురస్కారం-2023 ను డా.. శరత్ కుమార్ ప్రధాన్, గౌరవ (ఆహారం , మేత పంటలు), న్యూఢిల్లీ వారికి ప్రధానం చేశారు. ఈ రెండు అవార్డులు ఒక్కరే కైవసం చేసుకున్నారు. **(మిగతా 2వ పేజీలో)**

# డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన పవన్‌కల్యాణ్

## డిప్యూటీ సీఎం పవన్ ముందు పెను సవాళ్లు..!



అమరావతి: పవన్ కళ్యాణ్ అభిమానులంతా వేచి చూసిన శుభసమయం ఈ రోజు వచ్చింది. ఈరోజు ఏపీ డిప్యూటీ సీఎంగా జనసేన అధినేత, పిఠాపురం ఎమ్మెల్యే కొణిదల పవన్ కళ్యాణ్ బాధ్యతలను స్వీకరించారు.జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి విజయవాడ చేరుకున్న ఆయన క్యాంపు కార్యాలయంలోకి ఉపముఖ్యమంత్రిగా తొలిసారి అడుగుపెట్టారు.

**డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కళ్యాణ్:** అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ఉపముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ బాధ్యతలను స్వీకరించారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరిస్తూ సంతకం పెట్టారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం పలు ఫైళ్లపైన ఆయన సంతకాలు చేశారు.

**ఫైళ్ళపై సంతకాలు.. పని మొదలెట్టిన జనసేనాని:** ఉపాధి హామీ పథకానికి ఉద్యానవన పనులను అనుసంధానం చేసే ఫైల్ పైన, అలాగే గిరిజన గ్రామాల్లో పంచాయతీ భవనాల నిర్మాణ ఫైలు పైన పవన్ కళ్యాణ్ సంతకాలు చేశారు. అనంతరం సోదరుడు నాగబాబు, జనసేన మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్ తో పాటు, ఎమ్మెల్యేలు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ వివిధ శాఖల అధికారులు పవన్ కళ్యాణ్ కు అభినందనలు తెలియజేశారు.

**మంత్రిగా పవన్ పై పెద్ద బాధ్యతలే** : ఇక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పవన్ కళ్యాణ్ మీద పెద్ద బాధ్యత నే ఉందని చెప్పాలి. ఐదు కీలక శాఖలు పవన్ కళ్యాణ్ ఒంటి చేత్తో నిర్వహించాల్సిన పరిస్థితి. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖలకు సహాయ మంత్రులు కూడా లేకుండా ఆయన ఒక్కరే నిర్వహించాల్సిన పరిస్థితి. దీంతో మంత్రిగా బాధ్య తలు చేపట్టిన పవన్ కళ్యాణ్ ముందు అనేక పెను సవాళ్ళే ఉన్నాయి.

**పవన్ ముందున్న మేజర్ టాస్క్ లు ఇవే :** సచివాలయాల వ్యవస్థను తీసుకువచ్చి, పంచాయతీరాజ్ వ్యవస్థను జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన క్రమంలో పంచాయతీరాజ్ వ్యవస్థను పవన్ గాడిన పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. అలాగే రాష్ట్రంలోని అనేక మారుమూల తండాలు, గ్రామాలలో తాగునీటి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ఇక పర్యావరణాన్ని పరిరక్షించడానికి, అడవులను కాపాడడానికి, అటవీ సంపదను సంరక్షించడానికి పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఏది ఏమైనా ఏరి కోరి తీసుకున్న శాఖలలో పవన్ మార్క్ కనిపించేలా పనిచేస్తారా లేదా అన్నది ముందు ముందు తెలియనుంది.

# జగనన్న కాలనీలకు నిధులన్నీ కేంద్రానివే

## మంత్రి కొలుసు పార్థసారధి



అమరావతి: జగన్ ప్రభుత్వంలో పథకాలన్నీ నేతి బీరకాయ తరహాలోనే అమలయ్యాయని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.వైకాపా ప్రభుత్వంలో 26 లక్షల ఇళ్లలో కేవలం 6 లక్షలు మాత్రమే నిర్మించారని తెలిపారు. పేదలందరికీ ఇళ్లు అని చెప్పి సగం సగం పనులు చేశారని విమర్శించారు. గడిచిన ఐదేళ్లలో గృహ నిర్మాణంలో రాష్ట్రం అధమ స్థానంలో నిలిచిందన్నారు."వైకాపా ప్రభుత్వం యూనిట్ కాస్ట్‌ను కూడా తగ్గించింది. లబ్ధిదారులకు రూ.945 కోట్ల మేర బిల్లులను కూడా ఎగ్గొట్టారు. గృహ నిర్మాణ శాఖకు ఇవ్వాల్సిన రూ.3,070 కోట్ల మేర నిధులు కూడా గత ప్రభుత్వం మళ్లించింది. పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణం పూర్తి చేసే బాధ్యత తెదేపా ప్రభుత్వం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు దారి మళ్లించడంతో పాటు రాష్ట్ర వాటాగా ఇవ్వాల్సిన నిధులు ఇవ్వలేదు. గడిచిన ఐదేళ్లలో పశ్చిమ బెంగాల్‌లో 45 లక్షల ఇళ్లు నిర్మించారు. ఏపీలో కేవలం 6.08 లక్షల ఇళ్లు మాత్రమే కట్టగలిగారు. లే అవుట్లలో సదుపాయాల కొరత ఉంది. మళ్లించిన నిధులు దేనికి వాడారన్నది ప్రస్తుతం ప్రశ్నగా మిగిలింది. ఆ నిధులు రుషికొండ ప్యాలెస్‌కు మళ్లించారా? లేదా ఇతర అంశాలకా? అన్నది తేలుస్తాం. గత ప్రభుత్వం లబ్ధిదారుల పేరిట రుణాలు తీసుకుంది. జగనన్న కాలనీల్లోనూ రాష్ట్ర వాటా నిధుల్లేవు.. అన్నీ కేంద్రానివే" అని కొలుసు పార్థసారథి తెలిపారు.

# జగన్ నిర్లక్ష్యం వల్లే అనిశ్చితిలోకి పోలవరం ప్రాజెక్టు: మాజీ మంత్రి దేవినేని ఉమ

అమరావతి: జగన్ అవినీతి, నిర్లక్ష్యం వల్లే పోలవరం ప్రాజెక్టు అనిశ్చితిలోకి వెళ్లిందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు. వైకాపా హయాంలో పనిచేసిన మంత్రులు తమకు అసలు ప్రాజెక్టు కట్టే తీరే అర్థం కాలేదని చెప్పడం విడ్డూరమని వ్యాఖ్యానించారు.వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. ఐదేళ్లలో ఎలాంటి పురోగతి లేకపోగా.. కనీసం రక్షణ చర్యలు కూడా తీసుకోకుండా కట్టిన నిర్మాణాలను ధ్వంసం చేశారని మండిపడ్డారు.2020లో డయాఫ్రమ్ వాల్ దెబ్బతింటే నాలుగేళ్లుగా దానిపై ఎందుకు నిర్ణయం తీసుకోలేదని ప్రశ్నించారు. పోలవరం పూర్తి చేస్తామని గతంలో అసెంబ్లీలో మాట్లాడిన మాటలకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. కమీషన్ల కోసం కక్కుర్తిపడి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రివర్స్ టెండరింగ్ నాటకమాడారని ఆరోపించారు.

# నేడు అమరావతికి చంద్రబాబు

## రాజధాని ప్రాజెక్టులపై కీలక నిర్ణయాలు..?

అమరావతి: ఏపీలో గత వైసీపీ ఐదేళ్ల పాలనలో నిర్లక్ష్యానికి గురైన అమరావతి రాజధానిలో నేడు సీఎం చంద్రబాబు పర్యటించబోతున్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో అమరావతిని రాజధానిగా ఎంపిక చేసిన తర్వాత ఇక్కడ వేగంగా పలు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు.అయితే ప్రభుత్వ మార్పుతో అవన్నీ నిలిచిపోయాయి. ఆ తర్వాత వైసీపీ సర్కార్ మూడు రాజధానుల్ని తెరపైకి తీసుకురావడంతో అమరావతి పూర్తిగా కళ తప్పింది. ఈ నేపథ్యంలో అక్కడ తాజా పరిస్థితిని చంద్రబాబు పరిశీలించబోతున్నారు.అమరావతి రాజధాని ప్రాంతంలో నేడు పర్యటించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. మున్సిపల్ మంత్రి నారాయణ, సీఆర్డీఏ అధికారులతో కలిసి చంద్రబాబు అమరావతి రాజధానిలో నిర్మాణాలను పరిశీలించనున్నారు. ముఖ్యమంత్రి హోదాలో తన రెండో పర్యటనలో భాగంగా రాజధాని ప్రాంతంలో పర్యటించి నిర్మాణాల స్థితిగతులను చంద్రబాబు పరిశీలిస్తారని ప్రభుత్వం ప్రకటించింది.నేడు ఉదయం సీఎం చంద్రబాబు తన నివాసం నుండి ఉదయం 11 గంటలకు అమరావతి పర్యటనకు బయలుదేరుతారు. ఉండవల్లిలో గత వైసీపీ ప్రభుత్వం కూల్చిన ప్రజావేదిక నుంచి సీఎం చంద్రబాబు తన పర్యటనను ప్రారంభిస్తారు. తర్వాత ఉద్దండరాయునిపాలెంలో



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గతంలో రాజధానికి శంకుస్థాపన చేసిన ప్రాంతానికి చంద్రబాబు చేరుకుంటారు. అక్కడి నుండి సీడ్ యాక్సిస్ రోడ్, ఆలిండియా సర్వీసెస్ అధికారులు, మంత్రులు, న్యాయ మూర్తుల గృహ సముదాయాలను, ఇతర నిర్మాణాలను పరిశీలిస్తారు.ఐకానిక్ భవనాల నిర్మాణాల కోసం నాడు పనులు మొదలు పెట్టిన సైట్ లను కూడా సీఎం చంద్రబాబు పరిశీలించనున్నారు. పర్యటన అనంతరం చంద్రబాబు నాయుడు మీడియాతో మాట్లాడనున్నారు. ఈ నెల 24న ఏపీ కేబినెట్ భేటీకి ముందే అమరావతిలో పర్యటించడం ద్వారా కీలక నిర్ణయాలు తీసుకునేందుకు వీలుంటుందను చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# రాజధానిలో సామగ్రి దొంగిలించిన వారిపై చర్యలు తీసుకుంటాం



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం అమరావతిలో పర్యటిస్తారని పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం కూల్చివేసిన ప్రజావేదిక వద్ద నుంచి పర్యటన ప్రారంభమవుతుందని తెలిపారు.సీఆర్డీఏ ప్రాజెక్టు కార్యాలయాన్ని పరిశీలించిన అనంతరం అక్కడే చంద్రబాబు మీడియాతో మాట్లాడతారని చెప్పారు. ముందుగా కమిటీలు వేసి రాజధానిలో జరిగిన నష్టాన్ని పరిశీలిస్తామని మంత్రి వివరించారు. టెండర్ల కాలపరిమితి ముగిసినందున కొత్తగా అంచనాలు తయారు చేసి టెండర్లు పిలవాల్సి ఉందన్నారు. దీనికోసం మూడు నుంచి నాలుగు నెలల సమయం పడుతుందన్నారు. పనులు ఎప్పటి నుంచి ప్రారంభించాలనేది క్యాబినెట్‌లో చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. రాజధానిలో సామగ్రి దొంగిలించిన వారిపై చర్యలు తీసుకుంటామని తేల్చి చెప్పారు. రాజధానిలో ఇళ్ల స్థలాల అంశం సుప్రీంకోర్టులో ఉందని, న్యాయసలహా తీసుకుని ముందుకెళ్తామని మంత్రి తెలిపారు.

# దిల్లీ నీటి సంక్షోభం.. పరిష్కరించకుంటే నిరవధిక దీక్ష: ఆతిశీ

దిల్లీ: ఒకవైపు భానుడి ప్రతాపం.. మరోవైపు నీటి సంక్షోభం దిల్లీ ప్రజలను పీడిస్తున్నాయి. నీటి కొరతతో నగరవాసులు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కేంద్రాన్ని దిల్లీ ప్రభుత్వం కోరింది. నగరంలో నెలకొన్న నీటి ఎద్దడికి రెండు రోజుల్లో ముగింపు పలికేలా చర్యలు తీసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాసింది.తమ నీటి వాటాను హరియాణా ప్రభుత్వం సరైన సమయానికి విడుదల చేయకపోవడంతో దిల్లీలో నీటి సంక్షోభం మరింత తీవ్రమవుతోంది. "వాటా ప్రకారం.. హరియాణా నుంచి దిల్లీకి 613 ఎంజీఆర్ (రోజుకు మిలియన్ గ్యాలన్లు) రావాల్సిఉంది. కానీ,



మంగళవారం 513 ఎంజీఆర్ లను మాత్రమే విడుదల చేశారు. ఒక ఎంజీఆర్ నీరు 28,500 మంది అవసరాలకు వినియోగించవచ్చు. అంటే 28 లక్షల మందికి పైగా నీటి కొరతతో నరకం చూస్తున్నారు. ఈ సమస్యపై ఇప్పటికి ఎన్నోసార్లు అక్కడి ప్రభుత్వానికి లేఖ రాశాను" అని ఆప్ మంత్రి ఆతిశీ తెలిపారు.ప్రస్తుతం హీట్‌వేవ్ కారణంగా ఇబ్బందిపడుతున్న నగరవాసులకు నీటి సంక్షోభం కూడా తోడైందని దిల్లీ మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. "ఈ సమస్యను పరిష్కరించాలని ప్రధాని మోదీకి లేఖ రాశా. ఒకవేళ జూన్ 21 లోగా వారు స్పందించకపోతే.. నిరవధిక దీక్ష చేపడతా" అని ఆతిశీ స్పష్టంచేశారు. కాగా.. యమునా నదీ ప్రవాహం తగ్గడంతో దిల్లీ నీటి అవసరాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ సమస్యను కొంతైనా తగ్గించేందుకు నీటి సరఫరా వ్యవస్థ దెబ్బతినకుండా అధికారిక బృందాలు గస్తీ కాస్తున్నాయి.

# జగన్ శాసనసభకు రావాలి: మంత్రి పయ్యావుల కేశవ్



అమరావతి: ఏపీ శాసనసభ వ్యవహారాల మంత్రిగా పయ్యావుల కేశవ్ బాధ్యతలు స్వీకరించారు. అసెంబ్లీలోని మంత్రి కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈనెల 21, 22 తేదీల్లో అసెంబ్లీ నిర్వహణ నేపథ్యంలో సంబంధిత దస్త్రాలపై సంతకాలు చేశారు.ఆ తర్వాత సమావేశాల నిర్వహణ, తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.అనంతరం తెదేపా శాసనసభాపక్ష కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటం వద్ద మంత్రి నివాళులర్పించారు. శాసనసభ సమావేశాల్లో రాష్ట్ర అభివృద్ధికి, ప్రజాసంక్షేమానికి సంబంధించి అర్థవంతమైన చర్చలు జరగాలని ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో రాష్ట్ర ప్రజలకు జవాబుదారీతనంతో కూడిన పారదర్శక పాలన అందించేందుకు కృషి చేస్తామన్నారు. సభకు మాజీ సీఎం జగన్ రావాలన్నారు. సమస్యలపై ఆయన మాట్లాడాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. సభలో స్వపక్షమైనా.. విపక్షమైనా తామేనన్నారు. ప్రజల కోసం ఏ పాత్ర పోషించడానికైనా సిద్ధంగా ఉంటామని తెలిపారు.

# ఇకపై సోమ, గురువారాల్లో పెద్దలకు బి.సి.జి టీకా



రాయల్ జర్నలిజం (వాల్మీకిపురం) జూన్ 19 : ఇకపై సోమ, గురువారాల్లో పెద్దలకు బి.సి.జి.టీకాలు వేస్తామని హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ,ఆరోగ్య పర్యవేక్షకులు సుధాకర్ మరియు టి.బి.పర్యవేక్షకులు నాగిరెడ్డి అన్నారు. బుధవారం చింతపర్తి పి.హెచ్.సి పరిధిలోని బోయపల్లి,పాత మంచూరు గ్రామాల్లో పెద్దల బి.సి.జి.టీకాల పై ప్రజల కు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత కల ఆరు వర్గాల వారు సమీపం లోని ఆరోగ్య కేంద్రాల్లో బి.సి.జి.టీకాలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఎల్.హెచ్.పి లు, ఏ. ఎన్. ఎమ్ లు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# 2047 నాటికి సికెల్ సెల్ అనేమియా వ్యాధి నిర్మూలనే లక్ష్యం



రాయల్ జర్నలిజం (వాల్మీకిపురం) జూన్ 19 : 2047 నాటికి సికెల్ సెల్ అనేమియా వ్యాధి నిర్మూలనే లక్ష్యం అనే నినాదంతో మిషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ,ఆరోగ్య పర్యవేక్షకులు సుధాకర్ మరియు టి.బి.పర్యవేక్షకులు నాగిరెడ్డి అన్నారు. జూన్ 19 వతేది నుండి జులై 3వ తేదీ వరకు ప్రపంచ సికెల్ సెల్ అనేమియా ఎలిమినేషన్ డ్రైవ్ లో భాగంగా చింతపర్తి పి.హెచ్.సి.పరిధిలోని పాత మంచూరు గ్రామంలో ప్రజల కు సికెల్ సెల్ అనేమియా పై అవగాహన కల్పించారు. . ఈసందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుతూ సికెల్ సెల్ అనేమియా వారసత్వ పరంగా వచ్చే ఎర్రరక్త కణాల రుగ్మత అని ఈ జబ్బు తల్లిదండ్రుల నుండి అనువంశికంగా వస్తుంది అన్నారు. సాధారణంగా ఆరోగ్య కరమైన ఎర్రరక్త కణాలు గుండ్రంగా ఉంటే సికెల్ సెల్ వ్యాధిలో కొడవలి లాగా లేదా అర్ధచంద్రాకారం లో ఉంటాయి. సికెల్ సెల్ రక్తహీనత వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయంటే రక్తకణాల సంఖ్య తగ్గడం,కళ్ళు పసుపు రంగు లోకి మారడం,తీవ్రమైన వళ్ళు నొప్పులు,కీళ్ల నొప్పులు, శ్వాస తీసుకోవడం లో ఇబ్బంది, అలసట,తరచుగా అంటువ్యాధులకు గురి కావడం,గర్భధారణ సమయంలో సమస్యలు, అవయవ వైఫల్యం,పెరుగుదల సమస్యలు ఉంటాయి. సికెల్ సెల్ నిర్ధారణ పరీక్షలు అన్ని పి.హెచ్.సీ మరియు సి.హెచ్.సి లలో ఒక చుక్క రక్తం ఇవ్వడం ద్వారా తెలుసుకోవచ్చు.40 సం లోపు అందరూ పరీక్షలు చేసుకోవాలి. వ్యాధి నిర్ధారణ ఐన వారికి హైడ్రాక్షి యూరియా మరియు ఫోలిక్ యాసిడ్ మాత్రల తో చికిత్స చేస్తారు.అత్యవసరం ఐతే రక్తం ఎక్కించుకోవాల్సి వస్తుంది.జబ్బు యొక్క పరిస్థితి ని బట్టి ఎముక మజ్జ మార్చబడుతుంది.మరియు ఈ జబ్బు ఉన్నవారికి రూ పదివేల రూపాయలు పెన్షన్ ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఎల్.హెచ్.పి.వనిత,ఏ. ఎన్. ఎమ్.వాణి, భారతమ్మ మరియు ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయచోటి వాసిని ఆదరించండి

## హీరో ప్రవీణ్ కుమార్ రాజు

రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూన్ 19 : రాయచోటి అమరావతి హాస్పిటల్స్ ప్రవీణ్ కుమార్ రాజు, బొంబాయి భామ శశిరేఖ జంటగా నటించిన పద్మ వ్యూహంలో చక్రధారి చిత్రాన్ని ఆదరించమని డాక్టర్ ప్రవీణ్ కుమార్ రాజు కోరారు. రాయలసీమ బ్యాక్డ్రాప్ తో విలేజ్ బేస్డ్ ఎమోషనల్ డ్రామాగా రూపొందించిన చిత్రం రాయలసీమ అంటే కక్షలు,గొడవలను మాత్రమే తెరపై చూసిన ప్రేక్షకులకు, సీమ ప్రజల స్వచ్ఛమైన ప్రేమను పరిచయం చేస్తున్నాం.సంజయ్ రెడ్డి బంగారపు దర్శకుడిగా, కే.ఓ రామరాజు నిర్మాతగా నిర్మించిన సినిమాలో కీలక పాత్రలో కనపడనున్న అషు రెడ్డి.లిరాయలసీమ యాసలో, రాయలసీమ ప్రాంతంలో అత్యధిక శాతం నిర్మించబడిన సినిమా. ఈనెల 21వ తారీఖున విడుదల.రాయచోటిలోని గౌతమ్ ఏసి థియేటర్ నందు ప్రేక్షకుల



ముందుకు వస్తుందన్నారు. చిత్ర విశేషాలను మీడియాతో పంచుకున్న సినిమా హీరో డాక్టర్ ప్రవీణ్ కుమార్ రాజు, శశికళ.

# భూకబ్జాలకు ప్రభుత్వ భూమి ఫుల్

## అంబేడ్కర్ భవనానికి ప్రభుత్వ భూమి నిల్



రాయల్ జర్నలిజం (పీలేరు) జూన్ 19 : పీలేరు మాలమహానాడు కార్యాలయంలో మాలమహానాడు రాయలసీమ జిల్లాల కార్యదర్శి నగరిమడుగు సుభాష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాట్లాడుతూ పీలేరు మండలంలో భూభకాసురులకు కబ్జా చేయుటకు ప్రభుత్వ భూమి ఫుల్ అంబేడ్కర్ భవనానికి ప్రభుత్వ భూమి నిల్ అని ఆవేదన చెందారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తిరుపతి రోడ్డు గుడరేవుపల్లి పంచాయతీ సర్వే నెంబర్ 769మరియు 200/3లో గల ప్రభుత్వ భూములను తమదైన శైలిలో భూ బకాసురులు కబ్జాలకు పాల్పడిన నోరు మేదపని రెవిన్యూ యంత్రాంగం కొన్ని సంవత్సరాలనుండి మండల,జిల్లా, స్థాయి అధికారులకు ఎన్నో మార్లు వినతిపత్రాలను సమర్పించిన ఫలితం సూన్యం అని రాజ్యాంగ రచన చేసిన అంబేడ్కర్ భవనానికి స్థలం కరువైందని కబ్జాదారులకు మాత్రం ప్రభుత్వ స్థలాలు కబ్జా చేయుటకు రాచబాటలాగ అధికార యంత్రాంగం వారి కనుసన్నుల్లో పనిచేయడం వారి నిరంకుశ పాలనకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు గతంలో రాష్ట్ర ఎస్సీ కమిషనర్ కార్యాలయం నుండి అంబేడ్కర్ భవనానికి స్థలం కేటాయించాలని రెవిన్యూ శాఖ అధికారులకు ఉత్తర్వులు ఇచ్చిన కూడా స్థలం చూపడంలో జాప్యం ఎందుకని అన్నారు ఇకనైనా అధికారులు స్పందించి భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున, పీలేరు మండల అధ్యక్షులు గుండ్లూరు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు వీరాభిమాని తిరుమలకు పాదయాత్ర

రాయల్ జర్నలిజం (వాల్మీకిపురం) జూన్ 19 : మదనపల్లి మండలం, పోతబోలు గ్రామం, జంగంపల్లి కి చెందిన ఏ.నాగరాజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు వీరాభిమాని. చంద్రబాబు నాయుడు 2003లో ముఖ్యమంత్రి హోదాలో తిరుపతి బ్రహ్మోత్సవాలకు వెళుతున్న సమయంలో అలిపిరి వద్ద నక్సలైట్లు క్లేమోర్ మైన్లు పేల్చి చంద్రబాబు నాయుడిపై హత్యాప్రయత్నం చేశారు. అప్పుడు చంద్రబాబు నాయుడు తీవ్రంగా గాయపడ్డారు. అప్పుడు ఆయన వీరాభిమాని అయిన నాగరాజు చంద్రబాబు నాయుడు కు పూర్తిగా స్వస్థత చేకూరాలని, ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని తిరుమల కు 111 సార్లు కాలినడకనపోయి స్వామివారిని దర్శించుకుని మొక్కు తీర్చుకున్నారు. 2019 సంవత్సరం తర్వాత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రతి సంవత్సరం కాలినడకన తిరుమలకి వెళ్లి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో మహాకూటమి అఖండ విజయం సాధించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బుధవారం మదనపల్లి నుండి తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. అదే రోజు



ఉదయం 11 గంటలకు వాల్మీకిపురం చేరుకొని స్థానిక తెలుగుదేశం నాయకులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జై చంద్రబాబు, జై లోకేష్ బాబు, జై పవన్ కళ్యాణ్ అని నినాదాలు ఇచ్చారు. పై కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సురేంద్ర వర్మ, ఆనంద వర్మ,పీలేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మైనార్టీ అధ్యక్షుడు షేక్ సయ్యద్ బాషా, ఆటో సైదు, కలీమ,జబ్బార్, జంషీద్, మౌలా, రియాజ్, ఫయాజ్, మురాషా, మున్వర్, మస్తాన్, కార్పెంటర్ మస్తాన్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ అనీమియాపై అవగాహన కలిగి ఉండాలి



రాయల్ జర్నలిజం (ఎర్రావారి పాలెం) జూన్ 19 : సికిల్ సెల్ అనీమియాపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎర్ర వారి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఇర్ల పాలెం, తోకటపల్లి, ఏరికలపల్లి గ్రామాల నందు సికిల్ సెల్ అనీమియాపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం జిల్లా ఆరోగ్య మీడియా అధికారి బాబు నెహ్రూప్రసాద్, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తహీనతతో సికిల్ సెల్ అనిమీయ అనేది జీవితకాల వ్యాధిని తెలిపారు. సాధారణంగా రక్తములో ఎర్ర రక్త కణాలు వృత్తాకారం రూపంలో ఉంటుందన్నారు. అలాగే కొన్ని సికిల్ సెల్ అనీమియాలో అర్థ చందాకారం రూపంలో కూడా ఉంటుందని తెలియజేశారు. అందువల్ల శరీర భాగాలకు రక్త సరఫరా తగ్గి కంటి సమస్యలు, మెదడు, మూత్రపిండాలు, నరాలు దెబ్బతినే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లేనా కుమారి, డాక్టర్ కళ్యాణ్ రెడ్డి,హెల్త్ ఎడ్యుకేటర్, కృష్ణమ్మ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కారంచేడులో పీఎం కిసాన్ నిధులు విడుదల



రాయల్ జర్నలిజం (కారంచేడు ) జూన్ 19 : పీఎం కిసాన్ 17వ విడత నిధులు మంగళవారం విడుదలైనట్లు కారంచేడు వ్యవసాయ అధికారి సుధీర్ బాబు తెలిపారు. ఏడాదికి మూడుసార్లు నేరుగా రైతులు ఖాతాల్లోకి రూ. 2000 నగదును పీఎం మోడీ జమ చేస్తున్నారని అన్నారు. పచ్చ రొట్ట విత్తనాలు కావాల్సిన రైతులు కారంచేడు ఆర్.బీకే సెంటర్ లో ఆధార్ కార్డు, పాస్ పుస్తకం తీసుకువచ్చి తమ పేర్లను నమోదు చేయించుకోవాలని కోరారు.

# కారంచేడు స్వర్ణ బ్రిడ్జిపై కూలిన రైలింగ్



రాయల్ జర్నలిజం (కారంచేడు ) జూన్ 19 : రోజూ వందలాది వాహనాలు, ప్రజలు, రాకపోకలు సాగించే కారంచేడు మండలం స్వర్ణ గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారి బ్రిడ్జి రైలింగ్ కూలిపోయి చాలా రోజులు అవుతున్నా అధికారులకు పట్టడం లేదని స్థానిక ప్రజలు అంటున్నారు. కూలిపోయిన రైలింగ్ ను తిరిగి వెంటనే నిర్మించకపోతే ఏదో ఒక పెను ప్రమాదం జరిగే ముప్పు పొంచి ఉందని ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి రైలింగ్ నిర్మించాలని కోరుతున్నారు.

# సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ పరిశోధన విద్యార్థులు అందిపుచ్చుకోవాలి

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గవర్నర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. భారతదేశ అభివృద్ధి, గ్రామీణ జనాభా సంక్షేమంలో వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తోందని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చెప్పారు. భారతదేశం ప్రపంచ వ్యవసాయానికి శక్తి కేంద్రంగా నిలుస్తోంది. మన దేశం ప్రపంచంలోనే అతిపెద్ద పాలు, పప్పులు మరియు సుగంధ ద్రవ్యాలను ఉత్పత్తిచేస్తుంది. "వ్యవసాయం తప్పు దోవ పడితే మిగతాదేదీ సరిగ్గా జరిగే అవకాశం ఉండదు" అని భారతరత్నడా%××% ఎం.ఎస్. స్వామినాథన్ అన్నారు. దేశ ఆర్థికాభివృద్ధి, ప్రగతిలో వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుంది. స్థిరమైన వ్యవసాయం, విలువ ఆధారిత ఉత్పత్తులు, మార్కెట్ అనుసంధానాల కోసం సృజనాత్మకంగా ఆలోచించండి, వినూత్న పద్ధతిలో పరిష్కారాలను అభివృద్ధి చేయాలన్నారు. వ్యవసాయ భవిష్యత్తు మీ భుజాలపైనే ఉందనే విషయాన్ని విస్మరించరాదన్నారు. ప్రపంచంలోనే అత్యధిక పశువులు, అలాగే గోధుమలు, బియ్యం, పత్తి సాగులో ఎక్కువ విస్తీర్ణం మన దేశానికే ఉందన్నారు. గోధుమలు, బియ్యం, పత్తి, చెరకు, చేపలు, గొర్రెల ఉత్పత్తిలో ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద దేశం భారత్ అని వివరించారు. వాతావరణంలో మార్పు వ్యవసాయ ఉత్పత్తుల సరళిని మార్చేస్తోంది, అలాగే జనాభా పెరుగుదల వనరులపై ఒత్తిడి పెడుతోందన్నారు. అలాగే భౌగోళిక ఉద్రిక్తతలు ప్రపంచ ఆహార భద్రతను ప్రమాదంలో పెడుతుందన్నారు. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి కొత్త తరహా వ్యవసాయ నిపుణులు అవసరమని, జ్ఞానం, కొత్త ఆలోచనలు, వ్యాపారాత్మక భావన కలిగిన వ్యక్తులు ముందుకు రావాలన్నారు. వ్యవసాయ రంగం సవాళ్లను ఎదుర్కొంటోందని, విభజిత భూముల నిర్వహణ, నీటి కొరత, పంటలలో పోస్ట్ హార్వెస్ట్ మేనేజ్మెంట్ అవసరమన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రులైన గ్రాడ్యుయేట్స్ అందరూ కీలక పాత్ర పోషించాలన్నారు. మీ జ్ఞానం, నైపుణ్యాలు, అచంచలమైన అంకితభావంతో స్ఫూర్తి పొందాలన్నారు. ఆంధ్రప్రదేశ్, భారతదేశం ప్రపంచంలోని వ్యవసాయ భూభాగాన్ని మార్చగల శక్తి మీకు ఉందని, విశ్వాసం, ఆశావాదం, సానుకూల ప్రభావం చూపే

(మొదటి పేజీ తరువాయి)

నిబద్ధతతో ముందుకు సాగాలన్నారు. వ్యవసాయం కేవలం ఆహారాన్ని ఉత్పత్తి చేయడం మాత్రమే కాదు, ఇది మీ జీవితాన్ని తీర్చిదిద్దుకోవడానికి ఓ కొత్త ప్రయాణాన్ని ప్రారంభించడమేనని ఆయన చెప్పారు. వ్యవసాయ రంగంలో భారత దేశాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లాలని ముఖ్య అతిథిగా హాజరైన డైరెక్టర్ జనరల్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మరియు సెక్రటరీ, డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ డాక్టర్ హిమాన్షు పాఠక్ అన్నారు. విద్య ఖాళీ మనసును తెరిచిన మనసుగా మార్చి దేశానికి సేవ చేసేలా పురికొలుపుతుందన్నారు. సమాజానికి, ప్రత్యేకంగా రైతుకు సేవ చేయడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. బాపట్లలోని వ్యవసాయ కళాశాలకు మొదటి సందర్శనగా చెప్పారు. ఈ కళాశాల నుండి డిగ్రీలు పొందిన ఎందరో గొప్ప వ్యక్తులు ఉన్నారన్నారు. రైతు సమాజానికి ఎనలేని సేవలు అందించిన ఈ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాన్ని సందర్శించడం నిజంగా ఆనందంగా ఉందన్నారు. ఈ విశ్వవిద్యాలయంలో అభ్యసించిన విద్యార్థులకు మన దేశంలో, విదేశాలలో కూడా మంచి పేరు ఉందన్నారు. మనదేశంలోని 77 వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో ఆచార్య ఎం జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఒక వజ్రం లాంటి విశ్వవిద్యాలయం అని వర్ణించారు. విశ్వవిద్యాలయంలో పనిచేసే భోదన సిబందిని మరియు శాస్త్రవేత్తలని అభినందించారు. 2047 నాటికి మన దేశం వికసిత భారత్ అవ్వాలి, ఆ భాద్యత మీ పై ఆధార పడి ఉందన్నారు. దయచేసి మీ సేవలు ఈ దేశానికి, రాష్ట్రానికే గాకుండా, మీ గ్రామానికి, మీ పరిసర ప్రాంతాలకు, మీరు చదువుకున్న చిన్న పట్టణాలు, గ్రామాలకు అందించాలన్నారు. మేము మిమ్మలను చూసి గర్విస్తున్నాము, ఇప్పుడు మీ ఛాన్స్ మమ్మల్ని గర్వపడేలా చేసి ఈ చివరిగా సర్వే భవంతు సుఖినః, సర్వే సంతు నిరామయాః, సర్వే భద్రాణి పశ్యంతు , మా కశ్చిద్-దుఃఖ-భాగ్-భవేత్ అంటూ అందరు పురోగతి సాధించాలనన్నారు. విశ్వవిద్యాలయం ఉపకులపతి డా%××% ఆర్.శారద జయలక్ష్మి దేవి ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంపై నివేదిక సమర్పించారు. విశ్వవిద్యాలయం అందుకున్న పురస్కారాలు మరియు గౌరవాలు గురించి వివరించారు. శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనలు, విస్తరణ సేవలు, విద్యార్థులు కనబరిచిన ప్రతిభకు కాను ర్యాంకింగ్ లో ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం దేశం లో 20వ స్థానంలో నిలిచింది. విశ్వవిద్యాలయంలోని విద్యార్థులు వివిధ జాతీయ స్థాయి పరీక్షల్లో ప్రతిభ కనబరిచారు. స్కాలర్షిప్ అవార్డును అందుకుంది. యొక్క జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష, అగ్రికల్చరల్ మరియు ఇంజినీరింగ్ రెండింటిలోనూ మొదటి స్థానంలో నిలిచిందని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యధిక సంఖ్యలో స్కాలర్‌షిప్‌లను పొందారు.2022లో వివిధ క్షేత్ర పంటలలో 17 మెరుగైన పంట రకాలను విడుదల చేసింది, రాష్ట్ర స్థాయిలో 10 మరియు జాతీయ స్థాయిలో 7 ఉన్నాయి. ఈ విశ్వవిద్యాలయం నుంచి విడుదలైన వరి రకాలు రాష్ట్రంలో 87%, వేరుశనగ 90%, కంది 59.5%, మినుము 49 శాతం, పెసర 47% పంట విస్తీర్ణంలో సాగులో ఉన్నాయి. వివిధ పంటల యొక్క మొత్తం 11740.81 %న% బ్రీడర్ సీడ్ మరియు 25285.95 ఫౌండేషన్/సర్టిఫైడ్/ట్రూత్ఫుల్ లేబుల్ సీడ్ వివిధ స్టేషన్లలో ఉత్పత్తి చేయబడ్డాయి మరియు వివిధ సంస్థలకు మరియు రైతులకు సరఫరా చేయబడ్డాయి. మొత్తం 57 వ్యవసాయ సాంకేతికతలు అభివృద్ధి చేయబడ్డాయి, వీటిలో 28 పంటల ఉత్పత్తిలో, 24 పంటల రక్షణలో, 3 వ్యవసాయ యాంత్రీకరణలో మరియు 2 ప్రాసెసింగ్‌లో వివిధ పంటలు మరియు వ్యవసాయ వాతావరణ మండలాలకు సిఫారసు చేశామన్నారు. వ్యవసాయ డ్రోన్ పైలట్ శిక్షణా సంస్థగా సర్టిఫికేషన్ పొందిన మొదటి రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం. ఇప్పటివరకు, 20 బ్యాచ్‌ల డ్రోన్ పైలట్ శిక్షణ పూర్తయిందని, 361 అధీకృత వ్యవసాయ డ్రోన్ పైలట్‌లను తయారు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ, బాపట్ల ఆర్డీఓ జి రవీందర్, బోర్డు ఆఫ్ మేనేజ్‌మెంట్ సభ్యులు మరియు అకడమిక్ కౌన్సిల్, అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# శరణార్థులకు ప్రతి నిత్యం అండగా ఉంటాం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 19 : ఆపదలో ఉన్న శరణార్ధులకు అండగా నిలవడం తమకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. మరుప్రోలు వారి పాలెం కు చెందిన బ్లెస్సి అనే పాపకు వెన్నుముక పక్కకు జరగడంతో వైద్యశాలలో మెరుగైన చికిత్స కోసం ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వైద్య ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని క్షతగాత్రురాలు కు బుధవారం ఆర్గనైజేషన్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ స్నేహితుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్గనైజేషన్ ద్వారా వివిధ రకాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు ప్రతి నెల ఇరువురికి సహాయ సహకారాలు అందిస్తూ అండగా నిలుస్తున్నామన్నారు. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నేరుగా బాధితులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మద్దిబోయిన గోపి, ట్రెజరర్ జోగి సువర్ణరాజు, సభ్యులు కందుల శ్రీకాంత్, సుభాని, చెల్లి అశోక్ కుమార్ ఉన్నారు.

# జాతీయ ఎస్టీ, ఎస్సీ కమీషన్ కు సంబంధించి నివేదికలు సకాలంలో సమర్పించాలి

ఏలూరు,జూన్ 19 (రాయల్ జర్నలిజం): జాతీయ ఎస్టీ, ఎస్సీ కమీషన్ లో దాఖలైన ఆయా పిర్యాదులపై తగు చర్యలు తీసుకొని సకాలంలో నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్నవెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో బుధవారం జాతీయ ఎస్టీ, ఎస్సీ కమీషన్ లోకాయుక్తా, ఎన్ హెచ్ ఆర్ సి, కోర్టు కేసుల పరిష్కార తీరుపై శాఖల వారీగా సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఎస్టీ, ఎస్సీ కమీషన్ నుంచి అందిన పిర్యాదులపై సకాలంలో స్పందించి సంబంధిత సమగ్ర నివేదికలను నిర్దేశించిన సమయంలో సమర్పించాలన్నారు. ఈ విషయంలో జాప్యంచేస్తే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. సోమవారం నాటికి సంబంధిత కేసుల పురోగతిపై ఆయా అధికారులు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అదే విధంగా లోకాయుక్తా ,జాతీయ మానవ హక్కుల



కమీషన్ కు సంబంధించిన అంశాలపై కూడా పూర్తి శ్రద్ధ కనపరచి సంబంధిత నివేదికలు ఎప్పటికప్పుడు సమర్పించాలన్నారు. వచ్చే వారం నాటికి లీగల్ సంబంధించి అన్ని అంశాలపై పూర్తి సమాచారం అందుబాటులో ఉండాలన్నారు. కోర్టు కేసుల సత్వర పరిష్కారానికి అధికారులు అవసరమైన చర్యలుచేపట్టాలన్నారు. వివిధ శాఖలకు సంబంధించి టైం బౌండ్ కేసులు, డైరెక్షన్స్, ధిక్కార, రిట్ పిటీషన్స్ పై సంబంధించి కౌంటర్ ఫైల్ ,తదితర చర్యలు తీసుకోవాలన్నారు. ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, వకల్తాలు దాఖలు చేయడంలో ఎటువంటి జాప్యం చేయకూడదన్నారు. ఆయా శాఖలకు సంబంధించి కేసులపై పూర్తి అవగాహన కలిగి కేసు వారీగా ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలన్నారు. కోర్టులు జారీ చేసిన ఫైనల్ ఆర్డర్ లను క్షుణంగా పరిశీలించి దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, ఐటిడిఎ పివో యం. సూర్యతేజ, డిఆర్ఓ డి. పుష్పమణి, ఆర్డివోలు ఎన్ఎస్ కె ఖాజావలి, వై. భవానీశంకరి, కె. భాస్కర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో వ్యవసాయాభివృద్ధిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూన్ 19 : జిల్లాలో వ్యవసాయాభివృద్ధిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు వ్యవసాయ అనుబంధ శాఖలైన హార్టికల్చర్, సిరికల్చర్, పశుసంవర్ధకశాఖ, ఫిషరీస్, మార్కెటింగ్, కో-ఆపరేటివ్, ఏపీఎంఐపీ శాఖల గురించి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ. అన్నమయ్య జిల్లాలో వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందించే ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఈసారి జిల్లాలో 65,300 హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేసే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఇందులో వేరుశనగ 43 వేల హెక్టార్లు, వరి 10, వేల హెక్టార్లు, హార్స్ గ్రామ్ 4200 హెక్టార్లు, కంది 2900 హెక్టార్లు, సాగు చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు.వేరుశనగకు సంబంధించి ఇప్పటివరకు 53 వేల క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేయడం జరిగిందని విత్తన పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎరువులకు సంబంధించి 48,500 మెట్రిక్ టన్నులు జిల్లాకు కేటాయించడం జరిగిందని ఇందులో 2500 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయడం జరిగిందని మిగిలినవి ఆర్బికేల ద్వారా త్వరితగతిన రైతులకు ఇవ్వాలన్నారు.గత ఏడాది జిల్లాలో 5 వేల కోట్ల రూపాయల పంట రుణాలు రైతులకు ఇవ్వడం జరిగిందని ఈసారి కూడా అర్హులైన రైతులందరికీ పంట రుణాలు మంజూరు చేసి రైతులకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. అన్నమయ్య జిల్లాలో చాలావరకు పాడి రైతులు ఉన్నారని పశుసంవర్ధక శాఖ ద్వారా అమలవుతున్న పథకాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో వాతావరణ మార్పుల వల్ల పశువులకు వచ్చే జబ్బుల గురించి పశు వైద్యులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో చిటుకవ్యాధి, దోమవ్యాధి, వచ్చే అవకాశం ఉన్నందున ఈ వ్యాధులకు సంబంధించిన టీకాలు పశువులకు సకాలంలో వేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పాల ఉత్పత్తి, గుడ్లు, మాంసం, ఉత్పత్తులపై జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. లింగ నిర్ధారిత వీర్యనాలి కళ వలన ఉపయోగాలపై క్షేత్రస్థాయిలో రైతులకు పూర్తి అవగాహన కల్పించి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. త్వరలో క్షేత్రస్థాయి సిబ్బందితో సమావేశం నిర్వహిస్తామని వ్యవసాయ అనుబంధ శాఖలకు సంబంధించిన అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో 75 శాతం సబ్సిడీతో 3 వందల టన్నులు గడ్డి విత్తనాలు కావాలని ఇండెంట్ పెట్టడం జరిగిందని పశుసంవర్ధక శాఖ జెడి గుణశేఖర్ పిల్లై కలెక్టర్ కు తెలిపారు. జులై 6వ తేదీ ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా 20 వేల డోసులు పశువులకు వేయాలని ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని, జులై 7 నుంచి 14వ తేదీ వరకు పశు గ్రాసాభివృద్ధి వారోత్సవాల నిర్వహించాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పశుసంవర్ధక శాఖ జెడి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి చంద్రనాయక్, పశుసంవర్ధక శాఖ జెడి గుణశేఖర్ పెళ్లై, సిరికల్చర్ జిల్లా అధికారి రాజశేఖర్ రెడ్డి, మార్కెటింగ్ ఏడి త్యాగరాజు, మత్స్యశాఖ డిడి సుస్మిత, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి గురుప్రకాష్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బిసి వెల్ఫేర్ వసతి గృహముల నందు ప్రవేశముల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

భీమవరం,జూన్ 19 (రాయల్ జర్నలిజం ): వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ పశ్చిమ గోదావరి జిల్లాలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహములలో 2024 2025 విద్యా సంవత్సరమునకు గాను ప్రవేశములు కొరకు దరఖాస్తులు కొరడమైనది. జిల్లాలోని 14 ప్రీ మెట్రిక్ వసతి గృహములు కలవు. ఇందులో బాలురు 8, బాలికలు 6 కలవు. ప్రీ మెట్రిక్ వసతి గృహములలో 1000 ఖాళీలు ఉండగా వీటిలో 600 బాలురు, 400 బాలికలు కలవు మరియు జిల్లాలోని 15 పోస్ట్ మెట్రిక్ వసతి గృహములు కలవు. ఇందులో బాలురు 8, బాలికలు 7 కలవు. పోస్ట్ మెట్రిక్ వసతి గృహములలో 1100 ఖాళీలు ఉండగా వీటిలో 600 బాలురు, 500 బాలికలు కలవు.ప్రీ మెట్రిక్ వసతి గృహము లలో జాయిన్ అయిన విద్యార్థి/విద్యార్థినీలకు ట్రంక్ బాక్స్, ప్లేట్, గ్లాస్, జంబుఖాన, దుప్పటి, ప్రతి నెల కాస్మెటిక్ ఛార్జీలు అందజేయబడును మరియు 10వ తరగతి విద్యార్థి/విద్యార్థినీల కొరకు ప్రత్యేకముగా ట్యూషన్ ఏర్పాటు చేయబడును. ప్రీ మెట్రిక్ మరియు పోస్ట్ మెట్రిక్ వసతి గృహములలో మెనూ ప్రకారము విద్యార్థి/విద్యార్థినీలకు పౌష్టికాహారం అందజేయబడును. వసతి గృహములలో జాయిన్ అవ్వాలనే విద్యార్థి విద్యార్థినీలకు ప్రవేశం కొరకు దరఖాస్తులకు సంబంధిత సంక్షేమ అధికారుల వద్ద లభించును. ఈ అవకాశాన్ని జిల్లాలో ఉన్న ఎస్సి,ఎస్టి, బిసి ట మైనారిటీ విద్యార్ది విద్యార్థినీలు సద్వినియోగం చేసుకోవల సినదిగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖాధికారి, పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం వారు తెలియజేయడమైనది. వివరముల కొరకు సహాయ సంక్షేమ అధికారి, భీమవరం – 9491676391, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి, నరసాపురం – 7013242896 ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించవలసినదిగా తెలియజేయడమైనది.

# ఎమ్మెల్యే అంజిబాబును కలిసిన మంత్రి శ్రీనివాస్



భీమవరం,జూన్ 19 (రాయల్ జర్నలిజం): రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ( అంజిబాబు) ను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రి శ్రీనివాస్ కు ఎమ్మెల్యే అంజిబాబు, వారి కుమారుడు ప్రశాంత్, పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు లు సత్కరించారు. మంత్రి మాట్లాడుతూ భీమవరం రావడం ఆనందంగా ఉందని, ఇదే ప్రాంతంలో అల్లుడైనందుకు సంతోషిస్తున్నానని, ఈ ప్రాంత అభివృద్ధికి కలిసి పని చేద్దామని అన్నారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ భీమవరం శ్రీమావుళ్ళమ్మ అమ్మవారు ఎంతో ప్రాముఖ్యత గల దేవత అని, బంగారు చీర పూర్తి చేయడానికి ఏర్పాట్లు జరుగుతాయని, మంత్రిగా మీ సహకారం అవసరమని అన్నారు. అనంతరం వారిని సత్కరించారు. కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు చెన్నమల చంద్రశేఖర్, కోళ్ల నాగేశ్వరరావు, పొత్తూరి బాపిరాజు, సరిపిడకల రామారావు, గంటా త్రిమూర్తులు, మద్దుల రాము, రెడ్డి సత్తిబాబు, కొప్పినిడి శ్రీను, చెల్లబోయిన గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# జై ఆంధ్ర జిల్లా ప్రచార కార్యదర్శిగా చదలవాడ రాంబాబు : జై ఆంధ్ర సుమిత్రానందన్

పెరవలి,జూన్ 19 (రాయల్ జర్నలిజం): జై ఆంధ్ర ( జై భారత్ ) సమాచార హక్కు సంఘం అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ పశ్చిమగోదావరి జిల్లా తణుకు పెరవలికి చెందిన జర్నలిస్ట్ చదలవాడ రాంబాబు ని ఈరోజు జిల్లా ప్రచార కార్యదర్శిగా అసోసియేషన్ లోకి తీసుకోవడం జరిగింది .ఈ సందర్భంగా పదవి తీసుకున్న రాంబాబు మాట్లాడుతూ త్వరలో జిల్లాలో సమావేశం ఏర్పాటు చేసి ఆర్ టి ఐ 2005 చట్టంపై అవగాహన సదస్సు నిర్వహిస్తా అని అన్నారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవస్థాపక అధ్యక్షులు బీ హెచ్ సుమిత్రానందన్ మరియు ఏపీ తెలంగాణ సలహాదారుల సభ్యులు తమరాపు సత్యనారాయణ మరియు వజ్ర భారతి



తెలుగు దినపత్రిక చైర్మన్ ఏపీ సలహాదారుల కమిటీ సభ్యులు పి ఏడుకొండలు మరియు జిల్లా అధ్యక్షులు వసంతాడ హరీష్ పాల్గొంటారని రాంబాబు తెలిపారు .

# మంత్రి శ్రీనివాస్‌ను సత్కరించిన మార్నింగ్ కాఫీ క్లబ్



భీమవరం,జూన్ 19 (రాయల్ జర్నలిజం): చిన్నతరహా పరిశ్రమల శాఖ రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాస్ ను భీమవరం మార్నింగ్ కాఫీ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. రాష్ట్రమంత్రి శ్రీనివాస్ భీమవరం అల్లుడు కావడం ఎంతో సంతోషకరమని, రాష్ట్ర ప్రజలు శ్రీనివాస్ ను అఖండ మెజార్జీతో గెలిపించి చంద్రబాబు మంత్రివర్గంలో స్థానం కల్పించారని అన్నారు. రానున్న రోజుల్లో భీమవరం అభివృద్ధికి కృషి చేయా లనీ క్లబ్ సభ్యులు కోరారు. అనంతరం క్లబ్ కన్వీనర్ బొండా రాంబాబు, కో కన్వీనర్ ఓలేటి శ్రీనివాస్, పిఆర్ఓ భట్టిప్రోలు శ్రీనివాసరావు, కారుమూరి సత్యనారాయణ మూర్తి, వెస్ట్ బెర్రీ డైరెక్టర్ నడింపల్లి మహేష్ తదితరులు మంత్రి శ్రీనివాస్ ను సత్కరించారు.

# ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అభినందనలు



భీమవరం,జూన్ 19 రాయల్ జర్నలిజం): స్థానిక వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లాలోని ఏడు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో సమావేశమై ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఏ విధమైన లోటుపాట్లతో తావు లేనివిధంగా నిర్వహించినందుకు రిటర్నింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ పేరుపేరునా అభినందించారు. ఎన్నికలు ముగియడంతో ఇక నుండి పరిపాలనపరమైన టాస్కులను చేపట్టాల్సి ఉంటుందని, ఇదే స్ఫూర్తితో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడానికి సహాయ సహకారాలు అందించాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టరు, ఉండి అసెంబ్లీ నియోజక వర్గ రిటర్నింగు అధికారి హొసి.వి.ప్రవీణ్ ఆదిత్య, జిల్లా రెవిన్యూ అధికారి జె.ఉదయ భాస్కర రావు, భీమవరం ఆర్డీవో మరియు రిటర్నింగ్ అధికారి కె.శ్రీనివాసులు రాజు, తణుకు మున్సిపల్ కమీషనరు మరియు రిటర్నింగ్ అధికారి బి.వెంకట రమణ, తాడేపల్లిగూడెం ఆర్డీవో మరియు రిటర్నింగ్ అధికారి కె.చెన్నయ్య, కెఆర్ సి డిప్యూటీ కలెక్టరు మరియు పాలకొల్లు రిటర్నింగు అధికారి బి.శివనారాయణ రెడ్డి, ఏపీ టూరిజం జె.డి మరియు ఆచంట నియోజకవర్గం రిటర్నింగు అధికారి వి.స్వామి నాయుడు తరపున ఆచంట తాహసిల్దార్ ఐపీ శెట్టి, నరసాపురం ఆర్డీవో మరియు రిటర్నింగ్ అధికారి యం.అచ్యుత అంబరీష్ తరపున నర్సాపురం తహసిల్దార్ ఎన్ఎస్ఎస్ ప్రసాద్, జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారి పి.పాపారావు, ఎన్నికల సెక్షన్ పర్యవేక్షకులు చందన దుర్గ ప్రసాద్, డిప్యూటీ తహాసిల్దార్ ఎం. సన్యాసిరావు, తదితరులు జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా ప్రశంసా పత్రాలను అందుకోవడం జరిగింది.

# వైభవంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం

## భారీగా శోభయాత్ర



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జూన్ 19 : రామసముద్రం మండల కేంద్రంలో బుధవారం రాష్ట్ర స్వయం సేవక సంఘం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్రీయ స్వయంసేవక సంఘ హిందూ సామ్రాజ్య దినోత్సవం సందర్భంగా రామసముద్రం దిగువపేట నుండి చెక్ పోస్ట్ కొడాలి మీదుగా శ్రీనివాసపురం రోడ్డు దుర్గమ్మ గుడి వరకు చత్రపతి శివాజీ శోభయాత్రను ఘనంగా నిర్వహించారు.గత 99 సంవత్సరాలుగా జాతీయ భావాలను జాగ్రతంచేస్తూ హిందూ సంఘటనను ఈ కార్యక్రమంలో హిందూ స్వయం సేవకులు అందరూ పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేశారు. అనంతరం శ్రీ లక్ష్మీ జనార్దన స్వామి ఆలయ సమీపంలో ప్రాంత సహ కుటుంబ ప్రబోధన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ టీచర్, నరసింహులు గుప్తా, లక్ష్మీపతి, గుంతల పేట చలపతి,పవన్, హరి, మహేష్, కృష్ణమూర్తి, అమరా,నవీన్,శేఖర, రామనాథం, చెన్నకేశవులు హిందూ బంధువులుప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఈతకోట గ్రామ పంచాయతీ వీధిలో ఉన్నది ప్రభుత్వం నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనం

రావులపాలెం,జూన్ 19 (రాయల్ జర్నలిజం ): మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో స్థానిక గ్రామ పంచాయతీ వీధిలో 2006-2008 సంవత్సరంలో ప్రభుత్వం కమ్యూనిటీ హాల్ భవనం నిర్మించారు.ఈ కమ్యూనిటీ హాల్ వద్ద ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిర్వహించేవారు ఆ కమ్యూనిటీ హాల్ భవనం ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా ఒక వ్యక్తి దగ్గర కమ్యూనిటీ హాల్ తాళం ఉండేది.ఇప్పుడు ఆ కమ్యూనిటీ హాల్ భవనం మాది అంటూ మోటూరి వారు కొంతమంది భగవంతుని అడ్డుపెట్టుకుని మోటూరి వారి రామాలయం అంటూ ఫ్లెక్సీలు పెట్టి వివాదాలు సృష్టిస్తున్నారు. ఇది ప్రభుత్వ కమ్యూనిటీ హాల్ భవనం అని ఈ భవనం పూర్తిగా ప్రజలందరికీ చెందినదని ప్రభుత్వం భవనం మోటూరి వారికి సంభందం లేదని కమ్యూనిటీ హాల్ వద్ద కూర్చునే స్థానికులు చుట్టు ప్రజలు తీవ్రంగా మోటూరి వారి ఇంటి పేరును వ్యతిరేకిస్తున్నారు.ప్రభుత్వం నిర్మించిన కమ్యూనిటీ హాల్ వద్ద మోటూరి వారి ఇంటి పేరుతో ఫ్లెక్సీలు పెట్టడం ఏంటని వాటిని తొలగించాలని గ్రామ పంచాయతీ ఇంచార్జి కార్యదర్శి.బి. వి. వి.యస్. ఎన్. మూర్తి కి స్థానిక ప్రజలు పెద్దలు తెలియజేయగా అక్కడ ఉన్నది పూర్తిగా కమ్యూనిటీ హాల్ భవనమేనని మోటూరి వారి ఇంటి పేరుతో పెట్టిన ఫ్లెక్సీలను తొలగిస్తామని కార్యదర్శి మూర్తి. ప్రజలకు పెద్దలకు తెలియజేశారు వాటిని తొలగించకుండా రోజు రోజుకి




కాలయాపన చేయడంతో కార్యదర్శి మూర్తిపై ప్రజలకు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి మోటూరి వారి ఇంటి పేరుతో. ప్రభుత్వం నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనం వద్ద కొంతమంది మోటూరి వారు రాజకీయాలు చేస్తూ ప్రభుత్వం భవనాన్ని మాది అంటూ ప్రజలపై ఘర్షణలతో గొడవలకు దిగుతున్నారు ఇది మా అడ్డా ఇది మోటూరి వారి రామాలయమే కానీ ప్రభుత్వ కమ్యూనిటీ హాల్ కాదంటూ మోటూరి వారు స్థానికులపై చుట్టుపక్కల ప్రజలపై బూతులు తిడుతూ దుర్భషాలాడుతూన్నారు. మమ్మల్నే తప్పు పడుతూ మా మోటూరి వారిపైనే అధికారులకు పిర్యాదులు చేస్తారా మాజోలికొస్తే చంపేస్తామంటూ కమ్యూనిటీ హాల్ భవనం చుట్టుపక్కల స్థానిక ప్రజనీకాన్ని మోటూరి వారి కుటుంబ సభ్యులు బెదిరిస్తున్నారు కమ్యూనిటీ హాల్ భవనంకు శిలాఫలకం ఉండడంతో ఎవడు పడితే వాడు ఇక్కడ నుండి అధికారులకు సమాచారం ఇస్తున్నారు ఆ శిలాఫలకాన్నే తీసేస్తే ఇది కమ్యూనిటీ హాల్ అవ్వదు మోటూరి వారి రామలయమే అవ్వుతుంది ఆ ఫ్లెక్స్లో ఏదో ఓ ఫొటో పెట్టస్తామంటు మోటూరి వారి కుటుంబ సభ్యులు అనడం జరుగుతుంది.ఈతకోట గ్రామంలో ఎక్కడా కూడా మోటూరి వారి రామాలయం అనేది లేను లేదు.స్థానిక గ్రామ పంచాయతీ వీధిలో ఉన్నది పూర్తిగా ప్రభుత్వం నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనం అక్కడ దేవున్ని రాజకీయ నాయకులు ఫొటోలను అడ్డుపెట్టుకుని ఇంటి పేరుతో మోటూరి వారు కావాలనే రాజకీయాలు చేస్తూ వివాదాలు సృష్టిస్తున్నారు ఈ విషయంపై పంచాయతీ రాజ్ శాఖ అధికారులు. రెవిన్యూ అధికారులు. పోలీస్ శాఖ అధికారులు దృష్టి పెట్టి చర్యలు తీసుకోకపోతే ప్రశాంతంగా ఉన్న ఈ ప్రాంతంలో ఇంటి పేర్లతో శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశాలు ఉన్నాయి..ప్రభుత్వం నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనం మాదంటూ ఆ భవనం ఇప్పుడు మోటూరి వారి రామాలయం అని ఇంటి పేరుతో ఫ్లెక్సీలు పెట్టుకుంటే రేపు మరొక ఇంటి పేర్ల వారు పెట్టే అవకాశాలు ఉన్నాయి ఉన్నత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇటువంటి చోటుచేసుకోకుండా చూడాలని ప్రజలు వాపోతున్నారు

# జగన్ మార్క్ మాయం - సచివాలయాలకు తాజా ఆదేశాలు..!!




అమరావతి : ఏపీలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. జగన్ మార్క్ లేకుండా అడుగులు వేస్తోంది. పాలనా పరంగా తీసుకోవాల్సిన నిర్ణయాల పైన చంద్రబాబు ఫోకస్ చేసారు. జగన్ తన మార్క్ పథకాలు గా ప్రచారం చేసుకున్న వాటి పేర్లను వరుసగా మార్చుతోంది. కొత్త పేర్లను ఖరారు చేసింది. అదే సమయంలో వార్డు, గ్రామ సచివాలయాలకు ప్రభుత్వం తాజా మార్గదర్శకాలు జారీ చేసింది. విరుద్దంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.

ప్రభుత్వ నిర్ణయాలు

ఏపీలో ప్రభుత్వం మారిన తరువాత తమ మార్క్ చూపించేలా నిర్ణయాలు తీసుకుంటోంది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సమయంలోనే చంద్రబాబు తన వైఖరి ఎలా ఉండేదీ స్పష్టత ఇచ్చారు. జగన్ పాలనలో కీలకంగా వ్యవహరించిన అధికారులను పక్కన పెట్టారు. తన టీం కూర్పు పైన కసరత్తు చేస్తున్నారు. ఈ రోజు లేదా రేపు రాష్ట్రంలో భారీ ఎత్తున ఐఏఎస్, ఐపీఎస్ ల బదిలీలు జరగనున్నాయి. కొత్త అసెంబ్లీ కొలువు తీరుతోంది. జగన్ తన పాలనలో తనకు మాత్రమే సాధ్యం అని చెప్పుకున్న పథకాల విషయంలో ప్రభుత్వ వరుస నిర్ణయాలు తీసుకుంటోంది.

పేర్లు మార్పు

చంద్రబాబు ప్రభుత్వం ఆరు ప్రభుత్వ పథకాలకు పేర్లు మార్పు చేసింది. ఇప్పటికే వైఎస్ఆర్ పెన్షన్ కానుకకు...ఎన్టీఆర్ భరోసాగా మార్పు చేస్తూ ఉత్తర్వులివ్వగా... తాజాగా సాంఘిక సంక్షేమశాఖ అధ్వర్యంలో నడిచే ఆరు ప్రభుత్వ పథకాల పేర్లు మార్చా రు. ప్రజాభీష్టం మేరకే ఈ పేర్లు మార్చుతున్నట్లుగా స్పష్టంచేశారు. వాటిలో జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన పథకాలకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌గా పేర్లు మారాయి. జగనన్న విదేశీ విద్యా దీవెన (ఎస్సీలు)కు బదులుగా అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి(ఏఓవీఎన్), వైఎస్ఆర్ కల్యాణమస్తు పేరును చంద్రన్న పెళ్లి కానుకగా మార్చారు.

సచివాలయాలకు ఆదేశాలు

వైఎస్ఆర్ విద్యోన్నతికి ఎన్టీఆర్ విద్యోన్నతి, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం (జేసీఎస్‌పీ)కి సివిల్ సర్వీస్ పరీక్షా ప్రోత్సాహకాలుగా పేర్లు మార్చుతూ ఆదేశాలు జారీజేశారు. రాబోయే రోజుల్లో మరికొన్ని పథకాల పేర్లు మార్చే అవకాశాలున్నాయి. ఇక, గ్రామ, వార్డు సచివాలయాలు, మీ సేవా కేంద్రాల్లో సర్టిఫికెట్ల జారీపై ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేసింది. వాటిపై ఎలాంటి ఫొటోలు, రంగులు, రాజకీయ పార్టీ జెండాలు ఉండకూడదని ఉత్తర్వులిచ్చింది. పాస్ పుస్తకాల జారీలోనూ ఇవే నిబంధనలు వర్తిస్తాయని తెలిపింది. తమ ఆదేశాలకు విరుద్ధంగా ఎలాంటి మార్పులు జరిగినా తీవ్ర పరిణామాలు ఉంటాయని ఉన్నతాధికారులకు స్పష్టం చేసింది.

# ఏపీ మంత్రులను కలవాలంటే - ఎవరెక్కడ, ఇలా..!!



అమరావతి : ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువు తీరింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, పలువరు మంత్రులు బాధ్యతలు స్వీకరించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ ఈ రోజు బాధ్యతల స్వకరణతో పాటుగా ఉన్నతాధికారులతో ప్రత్యేకం గా సమావేశం అవుతున్నారు. ఏపీలో గత అయిదేళ్ల కాలంలో సాగిన పాలనకు భిన్నంగా పూర్తిగా ప్రజాపాలన అందిస్తామని ప్రకటించారు. అమరావతి సచివాలయంలో తిరిగి సందడి మొదలైంది. మంత్రుల కార్యాలయాలు ఖరారయ్యాయి. ఎవరెక్కడ అందుబాటులో ఉంటారో ప్రకటించారు.

కొలువు తీరిన పాలన

ఏపీలో పూర్తిగా ప్రజా పాలన అందిస్తామని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు..పవన్ హామీ ఇచ్చారు. రాజధానుల వివాదంతో సీఎం, మంత్రులు సహా ఎవరూ గత ప్రభుత్వ హాయంలో సచివాలయంలో అందుబాటు లో లేరు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం తిరిగి అమరావతి వేదికగా సచివాలయం నుంచే పాలన అందిస్తోంది. గతంలో సాధారణ ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి మధ్నాహ్నం నిర్ణీత సమయంలో సచివాలయం కు వచ్చేవారు. ఇప్పుడు తిరిగి పాత విధానం అమలు చేసేలా కసరత్తు జరుగుతోంది. ఇదే సమయంలో మంత్రులకు సచివాలయంలో ఛాంబర్లు ఖరారు చేసారు. ఎవరు ఎక్కడ ఉండేదీ ప్రకటించారు.

ఛాంబర్లు ఖరారు

సచివాలయంలో మొత్తం 5 బ్లాకులు ఉన్నాయి. అందులో మొదటి బ్లాక్ లో సీఎంవో కార్యాలయం..సీఎస్ ఆఫీసు ఉంటాయి. బ్లాక్ - 2, గ్రౌండ్ ఫ్లోర్ రూం నెంబర్ 135 - పొంగూరు నారాయణ, రూ నెంబర్ 136 - వంగలపూడి అనిత, రూం నెంబర్ 137 - ఆనం రామనారాయణ రెడ్డి కు కేటాయించారు. అదే విధంగా.. ఫస్ట్ ఫ్లోర్ లో రూం నెంబర్ 208 - కందుల దుర్గేశ్, 211 - పవన్ కల్యాణ్, 212 - పయ్యావుల కేశవ్, రూం నెంబర్ 215 - నాదెండ్ల మనోహర్ కోసం ఖరారు చేసారు. బ్లాక్ - 3, ఫస్ట్ ఫ్లోర్ రూం నెంబర్ 203 - గొట్టిపాటి రవి కుమార్, 207 - కొల్లు రవీంద్ర,210 - డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, 211 - గుమ్మడి సంధ్యారాణి, 212 - మహ్మద్ ఫరూక్ కోసం కేటాయించారు.

ఎవరెక్కడ

అదే విధంగా.. బ్లాక్ - 4, గ్రౌండ్ ఫ్లోర్ లోని రూం నెంబర్ 127 - అనగాని సత్య ప్రసాద్, 130 - కింజరాపు అచ్చెన్నాయుడు, 131 - ఎస్. సవిత,132 - టీజీ భరత్, ఫస్ట్ ఫ్లోర్ లోని రూం నెంబర్ 208 - నారా లోకేశ్, 210 - మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, 211 - కొలుసు పార్థసారథి, 212 - నిమ్మల రామానాయుడు ఉంటారు. బ్లాక్ - 5, గ్రౌండ్ ఫ్లోర్ రూం నెంబర్ 188 - బీసీ జనార్ధన్ రెడ్డి,191 - కొండపల్లి శ్రీనివాస్, అదే బ్లాక్ లోని ఫస్ట్ ఫ్లోర్‌రూం నెంబర్ 210 - వాసంశెట్టి సుభాష్, 211 - సత్య కుమార్ యాదవ్ కోసం కేటాయింపు పూర్తయింది. ఇక..ఈ నెల 24న ఏపీ మంత్రివర్గ తొలి సమావేశం జరగే అవకాశం ఉంది.

# బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ బిడ్డ పోటీ..




హైదరాబాద్ : పార్లమెంట్ ఎన్నికల కోసం.. బ్రిటన్ సర్వ సన్నద్ధమౌతోంది. ఈ ఎన్నికలు ఎంతో దూరంలో కూడా లేవు. జులై 4వ తేదీన అక్కడ పోలింగ్ షెడ్యూల్ అయింది. భారత్ తరహాలోనే అయిదేళ్లకోసారి ఈ ఎన్నికలు నిర్వహిస్తారక్కడ. మే 30వ తేదీన ప్రస్తుత పార్లమెంట్ రద్దయింది. 650 సీట్లు ఉన్న బ్రిటన్ పార్లమెంట్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన మేజిక్ ఫిగర్.. 326. భారతీయ మూలాలు ఉన్న ప్రధానమంత్రి రిషి సునాక్ సారథ్యంలో ప్రస్తుతం కన్జర్వేటివ్ పార్టీ అధికారంలో ఉంది. 2019 నాటి ఎన్నికల్లో ఈ పార్టీకి దక్కిన సీట్ల సంఖ్య 344. 205 మంది సభ్యుల బలంతో లేబర్ పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరిస్తోంది. స్కాటిష్ నేషనల్ పార్టీ- 43, లిబరల్ డెమొక్రాట్స్- 15, డెమొక్రటిక్ యూనియనిస్ట్ పార్టీ- 7, సిన్ ఫెయిన్- 7 సీట్లు ఉన్నాయి. ప్రస్తుతం బ్రిటన్‌లో ఎన్నికల ప్రచారపర్వం విస్తృతంగా సాగుతోంది. మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే పట్టుదలతో ఉంది కన్జర్వేటివ్ పార్టీ. బోరిస్ జాన్సన్, థాచర్ మే, డేవిడ్ కామెరాన్, జాన్ మేజర్, మార్గరెట్ థాచర్.. వంటి హేమాహేమీలను అందించిన పార్టీ ఇది. ఈ ఎన్నికల్లో తెలుగు వ్యక్తి పోటీ చేయబోతోండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆయనే- శేషభట్టార్ శేషేంద్ర. తెలంగాణకు చెందిన వ్యక్తి. 21 సంవత్సరాలుగా బ్రిటన్‌లో నివసిస్తోన్నారు. ఆ దేశ పౌరసత్వం ఉందాయనకు. 2003లో ఆయన ఉన్నత చదువుల కోసం బ్రిటన్ వెళ్లారు. షెఫీల్డ్‌లో నివసిస్తూ ఉన్నత విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకున్న తరువాత ఐటీ కంపెనీని నెలకొల్పారు. పర్యావరణ ఏజెన్సీని స్థాపించారు. అనేక సామాజిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం సోలిహుల్‌కు షిఫ్ట్ అయ్యారు. స్థానిక ప్రభుత్వ విద్యాసంస్థలో పేరెంట్ గవర్నర్‌గా సేవలను అందించారు. లవ్ సోలిహుల్ కోఆర్డినేటర్‌గా క్లీన్ సిటీగా మార్చడంలో కీలక పాత్ర పోషించారు శేషభట్టార్. 2015లో తెలంగాణ యూరప్ కల్చరల్ అసోసియేషన్‌ను నెలకొల్పారు. బ్రిటన్‌లో స్థిరపడిన తెలుగువారి కోసం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. నేరాలు, దొంగతనాలను అరికట్టడానికి 2018లో ప్రత్యేకంగా స్ట్రీట్ వాచ్ అనే అసోసియేషన్‌ను నెలకొల్పారు. ఆయన సామాజిక సేవను గుర్తించి, వెస్ట్ మిడ్‌లాండ్స్ పోలీస్ డిపార్ట్‌మెంట్ 2022లో గుడ్ సిటిజన్ అవార్డును ఇచ్చింది. 2021లో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. గ్రీన్ పార్టీలో చేరారు. సోలిహుల్ మెట్రోపాలిటన్ బారో కౌన్సిల్‌కు కౌన్సిలర్‌గా పోటీ చేసి, ఘన విజయం సాధించారు. పార్లమెంట్ ఎన్నికల్లో గ్రీన్ పార్టీ తరఫున మెరిడెన్ అండ్ సోలిహుల్ ఈస్ట్ స్థానాల నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీలో నిలిచారు.

# ప్రజా సమస్యలపై గొంతెత్తుతున్న ట్రబుల్ షూటర్..



హైదరాబాద్ : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో ఎలాంటి సమస్య వచ్చినా స్పందిస్తున్నారు. ప్రజలకు అండగా నిలుస్తున్నారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా రుణ మాఫీపై ప్రభుత్వాన్ని నిలదీశారు. పింఛన్ రూ.4వేలు ఎప్పుడు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలా కాంగ్రెస్ ఇచ్చిన ప్రతీ హామీపై హరీశ్ రావు మాట్లాడుతున్నారు. జాబ్ క్యాలెండర్ ఎప్పుడు ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. గ్రూప్-1 పోస్టులు పెంచాలని డిమాండ్ చేశారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ లో పాస్ అయిన విద్యార్థులకు 1:50 కాకుండా 1:100 చొప్పున మెయిన్స్ అవకాశం కల్పించాలన్నారు. ఆరు నెలల్లో 2 లక్షల ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తాజాగా ఇంటర్ విద్యార్థుల సమస్యలపై ఎక్స్ వేదికగా స్పందించారు. ఇంటర్ తరగతులు ప్రారంభమై 19 రోజులు అవుతున్నా పాఠ్యపుస్తకాలు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పేద విద్యార్థులు చదువుతున్నారని.. వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. "రాష్ట్రంలో జూనియర్ కళాశాలలు ప్రారంభమై 19 రోజులు అవుతున్నా, ఇప్పటివరకు పాఠ్యపుస్తకాలు అందించకపోవడం బాధ్యతారాహిత్యం. ప్రజా పాలన అని ప్రచారం చేసుకునే ఈ ప్రభుత్వానికి విద్య మీద, విద్యార్థుల భవిష్యత్తు మీద ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం. 422 జూనియర్ కాలేజీల్లో లక్షా 60 వేల మంది పేద, బలహీన వర్గాల విద్యార్థులు చదువుతున్నారు. వారికి నాణ్యమైన విద్య అందించడంలో ప్రభుత్వం విఫలమైంది" అని హరీశ్ రావు ట్వీట్ చేశారు. రాష్ట్రంలోని కొన్ని జూనియర్ కాలేజీల్లో మొదటి ఏడాది జీరో అడ్మిషన్స్ నమోదవడం పట్ల ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడంతో పాటు, జూనియర్ కాలేజీల్లో విధులు నిర్వర్తించే 1654 గెస్ట్ ఫ్యాకల్టీ రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొత్తగా మంజూరైన జూనియర్ కాలేజీల్లో పోస్టులు మంజూరు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో మరో రెండు పీజీ కోర్స్ లు, మిట్టపల్లి వద్ద ఉన్న మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ లో ఒక పీజీ కోర్సు ప్రారంభమైనట్లు హరీశ్ రావు తెలిపారు. సిద్దిపేట డిగ్రీ కాలేజ్ లో ఇప్పటికే 10 పీజీ కోర్సులతో తరగతులు నడుస్తున్నాయని గుర్తు చేశారు. కొత్తగా ఎమ్మెస్సీ మైక్రో బయాలాజీ, ఎమ్మెస్సీ కంప్యూటర్స్ 60 సీట్ల చొప్పున ఈ ఏడాది నుంచి ప్రారంభం అయ్యాయని వివరించారు.

# ఋతుపవనాలొచ్చినా మొహం చాటేసిన వర్షాలు-ఐఎండీ తాజా అప్ డేట్..!



అమరావతి : దేశంలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించి నెల రోజులు గడిచిపోయింది. దేశవ్యాప్తంగా చాలా ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించాయి కూడా. అయితే అనుకున్న స్థాయిలో వర్షపాతం మాత్రం నమోదు కావడం లేదు. దీంతో వర్షాల కోసం ఎదురుచూపులు తప్పడం లేదు. ముఖ్యంగా రైతులు, వర్షంపైనే ఆధారపడిన వర్గాలన్నీ ఎప్పుడెప్పుడు వర్షం కురుస్తుందా అని ఎదురుచూస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఐఎండీ తాజా అప్ డేట్ ఇచ్చింది. సాధారణంగా మన దేశంలో జూన్-సెప్టెంబర్ మధ్య నైరుతి రుతుపవనాలు భారతదేశ వార్షిక వర్షపాతంలో 70 శాతం కంటే ఎక్కువ అందిస్తాయి. మే మూడవ వారంలో అండమాన్ సముద్రం మీదుగా రుతుపవనాలు దేశంలోకి ప్రవేశిస్తాయి. కేరళ ద్వారా ప్రధాన భూభాగంలోకి ప్రవేశించే వర్షాలు జూన్ 1 నాటికి దేశంలోకి విస్తరిస్తాయి. సాధారణంగా మధ్య భారతదేశం వరకు వీటి పురోగతి వేగంగా ఉంటుంది. ఆ తర్వాత అది మందగిస్తుంది. రుతుపవనాలు సాధారణంగా ఉత్తర ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, చుట్టు పక్కన ప్రాంతాలకు జూన్ చివరి నాటికి చేరుకుంటాయి. జూలై 15 నాటికి దేశం మొత్తాన్ని కవర్ చేస్తుంది. రుతుపవనాలు ముందుగానే లేదా సకాలంలో ప్రారంభమైతే నాలుగు నెలల సీజన్‌లో దేశవ్యాప్తంగా మంచి వర్షపాతం నమోదుకు ఢోకా ఉండదు. అలాగే రుతుపవనాలు ఆలస్యంగా ప్రవేశించినా మొత్తం సీజన్‌లో సగటు కంటే తక్కువ వర్షపాతం నమోదవుతుందని చెప్పలేం. ఎందుకంటే జూన్ నుండి సెప్టెంబర్ వరకు దేశంలో సగటు వర్షపాతం అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఈ లెక్కల ప్రకారం ఐఎండీ ఈసారి సాధారణం కంటే ఎక్కువ వర్షాలే నమోదవుతాయని అంచనా వేసింది. మే 30 కల్లా దేశంలోకి ప్రవేశించిన రుతుపవనాలు.. జూన్ 10 నాటికి అండమాన్-నికోబార్ దీవులు, కేరళ, లక్షద్వీప్, తమిళనాడు, పుదుచ్చేరి, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ, మహారాష్ట్రలోని పెద్ద ప్రాంతాలను కవర్ చేశాయి. అయితే జూన్ 11 నుండి మాత్రం రుతుపవనాలు స్తబ్దుగా ఉన్నాయి. దీంతో దక్షిణ ద్వీపకల్పంలో పొడి, వేడి పరిస్థితులు తిరిగి వచ్చేశాయి. గత వారంలో దేశవ్యాప్తంగా వర్షపాతం సగటు కంటే తక్కువగా నమోదైంది. ఒడిశా, బెంగాల్, బీహార్, జార?ండ్ లో సాధారణం కేటే తక్కువ వర్షపాతం నమోదైంది. మణిపూర్, మిజోరాం, లక్షద్వీప్, నాగాలాండ్, కేరళ, అరుణాచల్ ప్రదేశ్, అండమాన్-నికోబార్ దీవులపై పొడి పరిస్థితులు తిరిగి రావడం దేశంలో తక్కువ వర్షపాతానికి కారణమైంది. ఇప్పుడు తాజా అంచనాల ప్రకారం రుతుపవనాలు అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, సిక్కిం, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్‌లో చురుకుగా ఉన్నాయి. ఈ వారం చివరి భాగంలో కొంకణ్, ఉత్తర కర్ణాటకలో ఇవి పుంజుకోనున్నాయి. కానీ దేశంలోని ఇతర ప్రాంతాలన్నీ పొడిగా ఉంటాయి. మొత్తంమీద జూన్ లో దేశవ్యాప్త వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ముగుస్తుందని ఐఎండీ అంచనా.

# హజ్ యాత్రలో విషాదం-50 డిగ్రీల ఎండకు 500 మందికి పైగా బలి..!



అమరావతి : ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఏటా నిర్వహించే సౌదీ అరేబియాలోని హజ్ యాత్ర ఈసారి విషాదాంతంగా మారుతోంది. ఈసారి ఎడారి నగరమైన మక్కాలో ఉష్ణోగ్రతలు తారా స్థాయికి చేరడంతో హజ్ యాత్రకు వెళ్లిన వారు భారీ సంఖ్యలో మృత్యువాత పడుతున్నారు. సౌదీ ప్రభుత్వం ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా ఎండల ప్రభావం తీవ్రంగా ఉండటంతో యాత్రికులు చనిపోతున్నారు. ఇందులో భారతీయులు కూడా ఉన్నారు. గతంలో ఎన్నడూ లేనంత దారుణంగా మండిపోతున్న ఎండలతో హజ్ యాత్రికులు విలవిల్లాడుతున్నారు. ఏటా బక్రీద్ మాసంలో జరిగే ఈ యాత్రకు వివిధ దేశాల నుంచి లక్షల సంఖ్యలో యాత్రికులు తరలివస్తుంటారు. అయితే ఈసారి మాత్రం సౌదీలో రికార్డు స్థాయిలో 50 డిగ్రీలకు పైగా నమోదవుతున్న ఎండలకు వారు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. అందులోనూ హజ్ యాత్ర చేసే వారిలో వృద్ధులు, మధ్య వయస్సు వారు ఎక్కువ మంది ఉంటుంటారు. వీరంతా ఎండ ధాటికి తట్టుకోలేక చనిపోతున్నారు. ఈ ఏడాది హజ్ యాత్రకు వెళ్లి మృత్యువాత పడిన వారిలో 323 మంది వరకూ ఈజిప్షియన్లు ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే 60 మంది వరకూ జోర్డాన్ వాసులు మరణించారని దౌత్యవేత్తలు తెలిపారు. ఇరాన్, సెనెగల్ తో పాటు ఇతర దేశాల నుంచి వచ్చిన వారు కూడా మృతుల్లో ఉన్నట్లు తెలుస్తోంది. భారత్ నుంచి కూడా ప్రతీ ఏటా భారీ సంఖ్యలో హజ్ యాత్రకు వెళ్తుంటారు. దీంతో వారి తాజా పరిస్దితులపై ప్రభుత్వం ఆరా తీస్తోంది. సౌదీ ప్రభుత్వం వర్చువల్ ఆస్పత్రులను ఏర్పాటు చేసి బాధితులకు చికిత్స అందిస్తోంది. హజ్ యాత్ర నిర్వహణ సౌదీ ప్రభుత్వానికి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉంటుంది. వివిధ దేశాల నుంచి హజ్ యాత్రకు వచ్చిన వారిలో ఎంతమంది తప్పిపోయారన్న దానిపై కూడా దౌత్యవేత్తలు వివరాలు సేకరిస్తున్నారు. ఈ గణాంకాలు అందితే తుది లెక్కలు ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటి వరకూ గుర్తించిన మృతదేహాల్ని మాత్రం స్వదేశాలకు తరలించేందుకు ప్రయత్నిస్తున్నారు.

# ప్రారంభానికి ముందే కుప్పకూలిన బ్రిడ్జి

బీహార్ రాష్ట్రంలో మరో ప్రారంభానికి ముందే బ్రిడ్జి కుప్పకూలింది. అరారియాలోని సిక్టీ బ్లాక్, కుర్సకట్టా బ్లాక్‌లను కలిపే పదరియా వంతెన నిర్మాణం సమయంలోనే నదిలో కుప్పకూలి మునిగిపోయింది. దాదాపు రూ. 12 కోట్ల నిధులతో నది ఒట్టుకు అనుసంధానం చేసేందుకు వంతెన నిర్మాణం ప్రారంభించగా.. అది కూడా ప్రారంభానికి ముందే కుప్పకూలిపోవడం గమనార్హం. కాగా, బ్రిడ్జి కూలిన సమయంలో తీసిన వీడియోలు ఇప్పుడు వైరల్‌గా మారాయి. ఆ వీడియోల్లో బ్రిడ్జి నిర్మించి ఏడాది కూడా కాలేదు. కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ఘటన జరిగిందని స్థానికులు ఆరోపించారు. బ్రిడ్జి నిర్మాణానికి రూ.12 కోట్లు ఖర్చు చేసినట్లు సమాచారం. పదరియా వంతెన మూడు స్తంభాలు నదిలో కొట్టుకుపోవడంతో వంతెన కూలిపోయింది. కాగా, మొదట మూడు పిల్లర్లు కూలిపోయినట్లు అధికారులు గుర్తించారు. పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. మరోవైపు, ఈ వంతెన కూలిపోవడంపై అధికార బీజేపీ, జేడీయూ ప్రభుత్వంపై ప్రతిపక్ష నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. నాణ్యత లేని వంతెన నిర్మించారంటూ మండిపడు తున్నారు. బాధ్యతులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# తిరుమలలో పెను మార్పులు

తిరుమల : ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. దేశం నలుమూలల నుంచి వచ్చిన భక్తులతో తిరుమల పోటెత్తుతోంది. కంపార్ట్‌మెంట్లన్నీ భక్తులతో నిండిపోయా క్యూలైన్ భారీగా ఉంటోంది. శ్రీవారి సర్వదర్శనానికి 30 గంటల సమయం పడుతోంది. సోమవారం నాడు 75,872 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 37,236 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.64 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. ఫలితంగా క్యూలైన్‌లో భక్తులు వేచివుంటోన్నారు. శిలాతోరణం వరకు క్యూ లైన్ ఏర్పడింది. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 30 గంటల సమయం పట్టిందంటే భక్తుల రద్దీ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. క్యూలైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదాలు, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు. కాగా- టీటీడీ కొత్త కార్యనిర్వాహణాధికారిగా సీనియర్ ఐఎఎస్ అధికారి జే శ్యామలరావు తిరుమలలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇదివరకే తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగదిని పరిశీలించారు. సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. వారికి కొన్ని సూచనలు ఇచ్చారు. అక్కడే అన్నప్రసాదాన్ని స్వీకరించారు. తాజాగా భక్తుల సౌకర్యం కోసం మరిన్ని నిర్ణయాలను తీసుకున్నారాయన. వేసవి కాలంలో భక్తులు ఇబ్బందులు పడకుండా తిరుమలలో పలు ప్రాంతాల్లో రోడ్లపై వైట్ కూలెంట్ పెయింట్ వేయాలంటూ ఆదేశాలను జారీ చేశారు. తక్షణమే వాటిని అమలు చేసేలా చర్యలు చేపట్టారు. సాక్షాత్ శ్రీమహావిష్ణువు కొలువు ఉండే తిరుమలలో భక్తులు చెప్పులు లేకుండా తిరుగుతారనే విషయం తెలిసిందే. వేసవిలో కాళ్లు కాలకుండా ఉండటానికి వైట్ కూలెంట్ పెయింట్ ఉపయోగపడుతుంది. ఇదివరకు శ్రీవారి ఆలయం పరిసరాల్లో రెడ్ కార్పెట్, పరిమితంగా రోడ్లపై వైట్ కూలెంట్ పెయింట్ ఉండేది. ఇప్పుడు దాన్ని మరింత విస్తృతం చేశారు.

# ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ - ఇక నుంచి..!!



అమరావతి : ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. గత ప్రభుత్వ నిర్ణయాలను సమూలంగా మార్చేస్తోంది. పథకాల పేర్లు మార్పు చేస్తోంది. ఉప ముఖ్యమంత్రిగా పవన్ బాధ్యతలు స్వీకరించారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో అసెంబ్లీ కొలువు తీరనుంది. ఇదే సమయంలో ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రూ 4 వేలకు పెన్షన్ పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు ఇంటర్ విద్యార్థుల కోసం తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇంటర్ విద్యార్థుల కోసం ప్రభుత్వం తాజా నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివే ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, బ్యాగులు ఉచితంగా పంపిణీ చేయాలని ఆదేశిస్తూ పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీచేసింది. మంత్రి నారా లోకేశ్ మొదటి సమీక్షలో దీనిపై అధికారులను ఆదేశించగా, ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. గత ప్రభుత్వంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివినా పాఠ్య పుస్తకాలు ఉచితంగా ఇవ్వలేదు. ప్రభుత్వ కాలేజీల్లో సుమారు 2లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. వారికి పాఠ్య పుస్తకాలు ఇచ్చేందుకు రూ. 15 కోట్లు అవుతుందని అప్పట్లో అంచనా వేశారు. జగన్ ప్రభుత్వం ఆ నిధులను విడుదల చేయలేదు. తాజా నిర్ణయం మేరకు.. పాఠ్య పుస్తకాలతో పాటు నోట్ పుస్తకాలు, బ్యాగులు కూడా ఉచితంగా ఇవ్వనుంది. ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలు, గురుకుల విద్యాలయాలు, హైస్కూల్ ప్లస్‌లలో ఫస్టియర్ విద్యార్థులు 108619 మంది, సెకండియర్ విద్యార్థులు 92134 మంది ఉన్నారు. వీరికి జూలై 15లోగా పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేయాలని ప్రభుత్వం తాజా ఉత్తర్వుల్లో స్పష్టంచేసింది. పాఠ్య పుస్తకాలను తెలుగు అకాడమీ, ప్రభుత్వ పాఠ్య పుస్తకాల డైరెక్టర్ ద్వారా సమకూర్చాలని, నోట్ పుస్తకాలు, బ్యాగులు అదనంగా కొనుగోలు చేయాలని ఆదేశించింది. జూలై 15 నాటికి పాఠ్యపుస్తకాలు పంపిణీ పూర్తి చేయాలని స్పష్టం చేసారు.

# ఉద్యోగం కొనసాగాలంటే - వాలంటీర్లకు తాజా ఆఫర్..!!



అమరావతి : ఏపీలో కొత్త ప్రభుత్వం వరుస నిర్ణయాలు తీసుకుంటోంది. గత ప్రభుత్వ పథకాల పేర్లు మార్పు చేస్తోంది. జగన ప్రభుత్వ నిర్ణయాలను ప్రక్షాళన చేస్తోంది. ఇదే సమయంలో ఎన్నికల సమయంలో వివాదంగా మారిన వాలంటీర్ల విషయంలో తాజా ప్రభుత్వ నిర్ణయం ఆసక్తి కరంగా మారుతోంది. వాలంటీర్ వ్యవస్థ కొనసాగిస్తామని..రూ 10 వేలు వేతనం ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. రాజీనామా చేసిన వాలంటీర్ల విషయంలో తాజాగా చేసిన ఆఫర్ చర్చనీయాంశంగా మారుతోంది.

వాలంటీర్ల వినతులు

జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో సచివాయాలు, వాలంటీర్ల వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. తాజా ఎన్నికల సమయంలో పెన్షన్ల పంపిణీ నుంచి వాలంటీర్లను దూరం పెడుతూ ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. ఆ సమయంలో పలువురు వాలంటీర్లు వైసీపీకి మద్దతుగా తమ ఉద్యోగాలకు రాజీనామా చేసారు. మరి కొందరు కొనసాగారు. ఆ సమయంలోనే చంద్రబాబు వాలంటీర్ల వ్యవస్థ కొనసాగుతుందని..వాలంటీర్లకు రూ 10 వేలు వేతనం ఇస్తామని హామీ ఇచ్చారు. అయితే..తాజాగా వాలంటీర్ వ్యవస్థ పైన ప్రభుత్వ నిర్ణయం పై చర్చ మొదలైంది.

తిరిగి ఛాన్స్ ఇస్తారా

రాజీనామా చేసిన వాలంటీర్లు రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో టీడీపీ నేతలను కలుస్తున్నారు. జిల్లాల కలెక్టర్లతోనూ సమావేశం అవుతున్నారు. తాము నాటి పరిస్థితుల్లో రాజీనామా చేయాల్సి వచ్చిందని..తమతో బలవంతంగా రాజీనామా చేయించారని వాపోతున్నారు. తమకు తిరిగి వాలంటీర్లుగా బాధ్యతలు అప్పగించాలని కోరుతున్నారు. అయితే, వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తూనే...వారి విద్యార్హతలు, నియామకం పైన మార్పులు చేసేలా ప్రభుత్వంలో కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో మంత్రి అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.

అచ్చెన్న ఆఫర్

తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని రాజీనామా చేసిన వాలంటీర్లు మంత్రి అచ్చెన్నాయుడుని కలిసారు. ఆ సమయంలో నాడు జగన్ కోసం రాజీనామా చేసిన వాలంటీర్లు తిరిగి ఉద్యోగం కావాలంటే..నాడు ఎవరైతే వారితో బలవంతంగా రాజీనామా చేయించారో..వారి పైన పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయాలని సూచించారు. ఆ తరువాత వారంతా తనను కలవాలని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఆ సమధానంతో వాలంటీర్లు డైలమాలో పడ్డారు. దీంతో..వాలంటీర్ల వ్యవస్థ పైన ప్రభుత్వ విధానం ఏంటనేది త్వరలో జరిగే మంత్రివర్గ సమావేశంలో ఖరారయ్యే అవకాశం కనిపిస్తోంది. అచ్చెన్నాయుడు...

# హైదరాబాద్ జూపార్క్ తరలింపు..ఎక్కడికో తెలుసా..!!



హైదరాబాద్ : కొన్ని దశాబ్దాలపాటు ఇటు పిల్లల నుంచి వృద్ధుల వరకు అలరించిన నెహ్రూ జూలాజికల్ పార్కు ఇక హైదరాబాదులో కనిపించదా..? హైదరాబాదుకు తొలిసారి వచ్చేవారు కచ్చితంగా చూసే జూపార్కు ఇక ఆ ప్రాంతంలో ఉండదా..?జూపార్కు ప్రాంతం బోసిపోనుందా.. అంటే ఔననే సమాధానం వినిపిస్తోంది. ఇంతకీ నెహ్రూ జూలాజికల్ పార్కు ఎక్కడికి తరలిస్తున్నారు..? దీని వెనక అసలు కారణం ఏంటి..

షాద్‌నగర్‌కు జూపార్క్ తరలింపు..?

ఆసియా ఖండంలో ఉన్న జూపార్కుల్లో హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్ కచ్చితంగా టాప్ టెన్‌లో నిలుస్తుంది. ఇక్కడి జంతుప్రదర్శనశాల నిర్వహణ చాలా చక్కగా ఉంటుంది. హైదరాబాద్ పరిసరాల్లోని రాజేంద్రనగర్‌లో ఈ జూపార్కు ఉంది. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశం నలుమూలల నుంచి పర్యాటకులు హైదరాబాద్‌కు వచ్చినప్పుడు కచ్చితంగా విజిట్ చేసే ప్రాంతం జూపార్క్. నెహ్రూ జూలాజికల్ పార్కులో 1,500 కంటే ఎక్కువ రకాల పక్షులు, జంతువులు, సరీసృపాలు ఉన్నాయి. ఇప్పుడు ఈ జూపార్కు ఉన్న చోట నుంచి షాద్‌నగర్‌కు తరలించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇందుకు పలు కారణాలు వినిపిస్తున్నాయి. జూపార్కు పరిసరాల్లో వాయుకాలుష్యం, శబ్ద కాలుష్యం ఎక్కువ అవుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అంతేకాదు వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసినప్పుడు జూపార్కు సమీపంలోని మీర్ ఆలం ట్యాంక్ నుంచి వరద ఉధృతి పెరిగి జూపార్కులోకి నీరు ప్రవేశిస్తుండటంతో జూపార్కును మరోచోటికి తరలించాలన్న ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. 380 ఎకరాల్లో విస్తరించి ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కు 1963లో ప్రారంభమైంది. అంతకుముందు పబ్లిక్ గార్డెన్స్‌లో కొన్ని ఎంక్లోజర్లలో ఉండేది. సాధారణంగా జూపార్కులు నగర శివార్లలో ఉండేలా ఏర్పాటు చేస్తారు. ట్రాఫిక్, మరియు కాలుష్యం తక్కువగా ఉండే ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తారు.

వరద రూపంలో పొంచి ఉన్న ప్రమాదం

1963లో హైదరాబాదులోని బహదూర్‌పురాలో జూపార్కును ఏర్పాటు చేశారు. అప్పుడు సిటీకి దూరంగా ఉండేది. అయితే కాలక్రమంలో హైదరాబాద్ నగరం నలుమూలల విస్తరించడం, ట్రాఫిక్ పెరిగిపోవడం, కాలుష్యం పెరగడం జరిగాయి. అంతేకాదు సమీప కాలనీల నుంచి డ్రైనేజీ నీరు మీర్ ఆలం ట్యాంక్ ప్రాంతంలోకి ప్రవేశించడం భారీ వర్షాలు కురిసిన సమయంలో జూపార్కులోకి ఇక్కడి నుంచి వరద నీరు ప్రవేశిస్తుండటంతో అక్కడి జంతువులకు ప్రాణసంకటంగా మారింది. ఇన్ని ఇబ్బందులతో అక్కడ జూపార్కును కొనసాగించడంపై ప్రభుత్వం పునరాలోచిస్తున్నట్లు సమాచారం. అంతేకాదు జూపార్కును ఖాళీ చేయిస్తే సిటీలో 380 ఎకరాల భూమి అందుబాటులోకి వస్తుంది.

జూపార్కు తరలింపు వాస్తవం కాదు

జూపార్కు తరలి వెళ్లిపోతోంది అని వస్తున్న వార్తలను అటవీశాఖ సీనియర్ అధికారి కొట్టిపారేశారు. ఇందులో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న జూపార్కును వేరే చోటికి తరలించడం సవాలుతో కూడుకున్న పని అని ప్రాక్టికల్‌గా అది సాధ్యపడే విషయం కాదని వివరించారు. గత 20 ఏళ్లుగా ఈ వార్తలు షికారు చేస్తున్నాయని చెప్పిన అధికారి...జూపార్కును మరో చోటికి తరలించాలంటే సెంట్రల్ జూ అథారిటీ నుంచి అనుమతి తెచ్చుకోవాల్సి ఉంటుందని అదే సమయంలో జూపార్కు ఏర్పాటుకు భూమిని గుర్తించాల్సి ఉంటుందని చెప్పుకొచ్చారు. జూపార్కు మరో చోటికి తరలించడమంటే ఖర్చుతో కూడుకున్న పని అని అధికారి వివరించారు. ఒక్క టైగర్ ఎంక్లోజర్‌కు రూ. 2 కోట్ల నుంచి 3 కోట్ల వరకు ఖర్చు అవుతుందని చెప్పారు. అంతేకాదు ఈ జంతువులు ఆ ప్రాంతానికి అలవాటు పడేందుకు కనీసం ఐదేళ్ల సమయం పడుతుందని అన్నారు. ఈ అంశాలన్నిటినీ పరిగణలోకి తీసుకుంటే ఇది పెనుసవాలుతో కూడుకున్నదని జూపార్కు తరలింపు ప్రాక్టికల్‌గా సాధ్యమయ్యే పని కాదని వెల్లడించారు.

# జగన్ కు మంత్రి పయ్యావుల రిక్వెస్ట్..! కీలక ఫైలుపై తొలి సంతకం..



అమరావతి : ఏపీలో ఎల్లుండి నుంచి రెండు రోజుల పాటు శాసనసభ ప్రత్యేక సమావేశాలు జరగబోతున్నాయి. వీటి నిర్వహణ కోసం ప్రభుత్వం ఏర్పాట్లు ప్రారంభించింది. ఇవాళ శాసనసభా వ్యవహారాల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పయ్యావుల కేశవ్.. అనంతరం మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఇందులో పయ్యావుల కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన అసెంబ్లీ సమావేశాల నిర్వహణ ఫైలుపై తన తొలి సంతకం చేశారు. ఇవాళ శాసనసభ ప్రాంగణంలో ఉన్న టీడీఎల్పీ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం శాసన సభ కార్యాలయంలో పయ్యావుల కేశవ్.. శాసన సభ వ్యవహారాల మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం శాసన సభ ఏర్పాట్లకు చెందిన ఫైల్స్ పై తొలి సంతకాలు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రజలకు జవాబుదారీ తనంతో కూడిన పారదర్శకమైన పాలన అందించేందుకు కృషి చేస్తామని కేశవ్ తెలిపారు. ఆ తర్వాత మీడియాతో చిట్ చాట్ చేసిన అసెంబ్లీ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజల కోసం.. ప్రజల సంక్షేమం కోసం సభ అనే విధంగా అసెంబ్లీ సమావేశాలు నడుపుతామన్నారు. జగన్ సభకు రావాలని, సమస్యలపై మాట్లాడాలనే కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. స్వపక్షమైనా, విపక్షమైనా మేమే అన్నారు. ప్రజల కోసం ఏ పాత్ర పోషించడానికైనా తాము సిద్ధంగా ఉంటామన్నారు. రానున్న శాసన సభ సమావేశాలలో రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి సంబంధించి అర్థవంతమైన చర్చలు జరగాలని కోరుకుంటున్నట్లు పయ్యావుల కేశవ్ అన్నారు.

# రుషికొండ భవనాల పై చంద్రబాబు కీలక నిర్ణయం..!?



అమరావతి : ఏపీలో రుషికొండ నిర్మాణల వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. విశాఖ రుషికొండలో జగన్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఈ భవనాల పైన రాజకీయంగా దుమారం కొనసాగుతోంది. ఈ నిర్మణాలు సొంతంగా వినియోగం కోసం చేసారంటూ టీడీపీ ఆరోపిస్తోంది. పూర్తిగా ప్రభుత్వ భవనాలుగానే నిర్మాణం జరిగిందని వైసీపీ నేతలు చెబుతున్నారు. ఈ సమయంలో ఈ భవనాల వినియోగం పైన చంద్రబాబు కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం.

రుషికొండపై ఏం చేద్దాం

రుషికొండలో రూ 500 కోట్లతో జగన్ ప్రభుత్వం నిర్మాణాలు చేసింది. మూడు భారీ భవనాలను నిర్మించింది. ఆ భవనాలను టీడీపీ మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు సందర్శించారు. భవనంలో విలాసవంత మైన నిర్మాణాలు..ఫర్నీచర్...సౌకర్యాల పైన పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. భారీ ఖర్చుతో వీటిని సమకూర్చినట్లు లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. వీటి నిర్మాణం కోసం ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేసారని టీడీపీ ఆరోపిస్తోంది. వైసీపీ ముఖ్య నేతలు..మాజీ మంత్రి రోజా ఇవి టూరిజం శాఖ పరిధిలో..ప్రభుత్వ భవనాలుగా నిర్మాణాలు జరిగాయని స్పష్టత ఇచ్చారు.

తాజా ప్రతిపాదనలు

ఇక, వైసీపీ హాయంలో నిర్మించిన ఈ భవనాలను ప్రస్తుత ప్రభుత్వం సద్వినియోగం చేసుకోవాలని వైసీపీ మాజీ మంత్రులు సూచిస్తున్నారు. దీని పైన ముఖ్యమంత్రి చంద్రబాబు కొత్త ఆలోచన చేస్తున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. ఈ భారీ నిర్మాణాలను ప్రభుత్వం ఏ విధంగా వినియోగించుకోవాలనేది ఇప్పటికే నిపుణుల సూచనలు తీసుకుంటున్నట్లు సమాచారం. ప్రభుత్వం ఇంత భారీ భవనాలను అధికారిక కార్యక్రమాల కోసం వినియోగిస్తే పెద్ద ఎత్తున విమర్శలు తలెత్తే అవకాశం ఉంది. దీంతో, వీటిని సద్వినియోగం చేసుకుంటూనే...ప్రభుత్వానికి ఆదాయం వచ్చే మార్గం పైన కొత్త ప్రతిపాదన వచ్చినట్లు తెలుస్తోంది.

మంత్రివర్గంలో నిర్ణయం

ఈ భవనాలను టాటా గ్రూపుకు అప్పగించే ప్రతిపాదన తెర మీదకు వచ్చినట్లు సమాచారం. టాటా గ్రూపు మూడు బ్రాండ్ల కింద హెూటల్స్ ను నడుపుతోంది. హైదరాబాదులోని తాజ్ ఫలక్ నుమా ప్యాలెస్ లాగా ఈ ప్యాలెస్ ను కూడా టాటా గ్రూపు నిర్వహణకు ఇవ్వటం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని..ఆ మొత్తాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ల నిర్వహణకు వినియోగించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. పూర్తిగా ఇలా ఆ సంస్థకు అప్పగించాలా..ప్రభుత్వ ఆధీనం లో ఏ మేర ఉంటే ఉపయోగం వంటి అంశాల పైన చర్చ జరుగుతోంది. ఈ ప్రతిపాదనలను వచ్చే మంత్రివర్గ సమావేశంలో ప్రతిపాదించి తుది నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం.

# ప్రభుత్వం మారింది- ఆరోగ్యం పడకేసింది: విశాఖ కేజీహెచ్‌లో హృదయ విదారకం



విశాఖ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సారథ్యంలో రాష్ట్రంలో తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. చంద్రబాబు ఇప్పటికే బాధ్యతలను స్వీకరించారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు అయిదు గ్యారంటీలపై సంతకాలు చేశారు. మంత్రులు ఇంకా పూర్తిస్థాయిలో బాధ్యతలను స్వీకరించలేదు. ఇప్పటివరకు నలుగురు మాత్రమే సచివాలయంలో అడుగు పెట్టారు. మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై సత్యకుమార్, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఇదివరకే ఛార్జ్ తీసుకున్నారు. తాజాగా- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బాధ్యతలను స్వీకరించారు. కొద్దిసేపటి కిందటే ఆయన సచివాలయంలో తన ఛాంబర్‌లో పూజాదికాలను నిర్వహించి ఛార్జ్ తీసుకున్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, అడవులు, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలు ఆయన వద్ద ఉన్నాయి. ఈ పరిస్థితుల మధ్య విశాఖపట్నంలోని ప్రఖ్యాత కింగ్ జార్జ్ ఆసుపత్రిలో హృదయ విదారక సంఘటన చోటు చేసుకుంది. ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పట్టింది. ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది విధి నిర్వహణలో ఎంత అలసత్వాన్ని ప్రదర్శిస్తోన్నారనే విషయాన్ని ఈ ఘటన తెర మీదికి తీసుకొచ్చింది. నెలలు నిండకుండా పుట్టడం వల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడుతున్న ఓ పసిగుడ్డును మెటర్నిటీ వార్డు నుంచి నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌కు తరలించడానికి ఓ తండ్రి పడ్డ ఆవేదన కలచి వేసింది. నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌కు తరలించడానికి సిబ్బంది ఎవరూ సహకరించలేదని ప్రత్యక్షసాక్షులు చెబుతున్నారు. చివరికి ఓ నర్స్ ముందుకు వచ్చారు. పసిబిడ్డను చేతుల్లోకి తీసుకుని ముందు వెళ్తోండగా.. తండ్రి ఆక్సిజన్ సిలిండర్‌ను భుజాన వేసుకుని వెనకే వెళ్తుండటం కనిపించింది. దీనికి సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఘటనపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఈ ఉదంతం తన దృష్టిలోకి వచ్చిన వెంటనే కింగ్ జార్జ్ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివానంద స్పందించారు. సిబ్బందిని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

# ఈసారి అసెంబ్లీలో జగన్ కు అసలు సవాల్ అదే ! బాబు, పవన్ ను మించి..!



అమరావతి : ఏపీలో తాజాగా జరిగిన ఎన్నికల ఫలితాలు అధికార వైసీపీని ప్రధాన విపక్ష హెూదా కూడా దక్కకుండా చేశాయి. ఈ నేపథ్యంలో వైసీపీ అధినేత జగన్ తీవ్ర అవమానకర పరిస్థితుల్లో అసలు అసెంబ్లీకి హాజరవుతారా లేక దూరంగా ఉండిపోతారా అన్న చర్చ జరుగుతోంది. అయితే ఒక వేళ జగన్ అసెంబ్లీకి హాజరవుతారని అనుకుంటే.. ఆయనకు ఎదురయ్యే అసలు సవాల్ ఏంటన్న దానిపై పలు చర్చలు జరుగుతున్నాయి. గతంలో వైసీపీకి జనం 151 సీట్లతో అధికారం కట్టబెట్టిన వేళ 23 సీట్లతో విపక్షంలో కూర్చొన్న టీడీపీని జగన్ తీవ్రంగా అవహేళన చేసేవారు. ప్రధాన విపక్ష హెూదా దక్కించుకున్నప్పటికీ లెక్కచేయకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకునేవారు. అంతే కాదు తన ఎమ్మెల్యేలతో విపక్ష నేత అయిన చంద్రబాబును దారుణంగా తిట్టించేవారు. చంద్రబాబు మాట్లాడేందుకు సీట్లో నుంచి లేవగానే ఆయనపై వైసీపీ ఎమ్మెల్యేలు వ్యక్తిగత దూషణలు చేస్తూ తీవ్రంగా అవమానించేవారు. అయినా కొంతకాలం అలాగే తట్టుకున్న చంద్రబాబు ఓ దశలో ఆయన భార్యపై వైసీపీ మంత్రులు చేసిన వ్యాఖ్యలు తట్టుకోలేక బాయ్ కాట్ చేశారు. ఈ అనుభవం ఇప్పుడు జగన్ ను వెంటాడబోతోంది. అందుకే జగన్ అసెంబ్లీకి హాజరవుతారా లేదా అన్న చర్చ జరుగుతోంది. అయితే జగన్ ఒక వేళ అసెంబ్లీకి హాజరైతే సీఎం చంద్రబాబు నుంచో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నుంచో ఈ తరహా దూషణలు ఉండకపోవచ్చు. కానీ స్పీకర్ కాబోతున్న టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే అయన్నపాత్రుడు రూపంలో జగన్ ను దురదృష్టం వెంటాడేలా కనిపిస్తోంది. దీని వెనుక చాలా కారణాలున్నాయి. గతంలో ప్రతీ టీడీపీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన చరిత్ర ఉన్న సీనియర్ ఎమ్మెల్యే, బీసీ నాయకుడైన చింతకాయల అయన్నపాత్రుడును వైసీపీ ప్రభుత్వంలో జగన్ తీవ్రంగా టార్గెట్ చేశారు. నర్సీపట్నంలో ఆయన రెండు గజాల భూమి కబ్జా చేశారంటూ ఇంటిని కూల్చివేయడమే కాకుండా పోలీసులతో అరెస్టు చేయించి ఇబ్బందులు పెట్టారు. ఆయన కుమారుడిపైనా పలు కేసులు పెట్టారు. దీంతో గత ఐదేళ్లుగా అయ్యన్నపాత్రుడు కూడా ఎక్కడా తగ్గకుండా జగన్ పై తీవ్ర విమర్శలు చేశారు. ఇప్పుడు ఏకంగా ఆయన స్పీకర్ కాబోతుండటంతో జగన్ విషయంలో అయన్న ఎలా వ్యవహరిస్తారన్న ఉత్కంఠ నెలకొంది. ఇదే ఇప్పుడు జగన్ కు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది.

# After the infamous Arnab Goswami interview

Rahul Gandhi, MP-elect from Wayanad and Rae Bareli, has been a figure of great political heft since the year 2004. His rise to political fame from Amethi, a constituency that his father, Rajiv Gandhi, used to represent, to finally being ousted by the BJP's Smriti Irani in 2019, is a saga of a man trying hard not to fumble on his way up.However, another very troublesome facet of Rahul Gandhi’s political personality has been exposed - his rude and dismissive behavior with journalists during the press conference and media interactions.Rahul Gandhi began his political career in 2004 when the Congress-led UPA formed the government. In a surprise move, Sonia Gandhi handed over the prime ministership to Dr. Manmohan Singh, a seasoned economist and former governor of the Reserve Bank of India. Under Dr. Singh’s stewardship, India underwent a transformative change in the subsequent decade – some of it good, most of it catastrophic.But as the 2014 elections neared, Sonia Gandhi made up her mind to let her son have a chance. The decision was taken against the backdrop of a relative greenhorn like Rahul Gandhi, who had only about a decade of experience in politics vis-a-vis Narendra Modi, who had already carved out a legacy as the three-term Chief Minister of Gujarat.

# Pranab Mukherjee's son Abhijit eyes Congress return: 'Young friend Rahul told me to.'



Abhijit Mukherjee, the son of the late former President Pranab Mukherjee, has expressed his desire to rejoin the Congress party after a brief stint with the Trinamool Congress (TMC). Mukherjee, who had joined TMC in 2021, cited a mismatch in work culture and lack of assignments as his primary reasons for seeking a return to his former party."Their (TMC's) work culture didn't match with that of the Congress at all...I thought enough is enough," Abhijit Mukherjee told ANI.The former Congress MP opened up about his 2019 election loss, attributing it to undisclosed reasons, which he said the party high command was aware of. He also shared his frustration over being allegedly marginalised within Congress before his departure."For 2.5 years I carried out whatever assignment was given to me by the Congress. But they didn't give me enough assignments, whatever may be the reason. I was gradually marginalised by a particular person, a particular group...In the meantime, Mamata Didi called me back as I had sought time from her...I met them and they offered me to join them," he said.Despite his initial hopes with TMC, Mukherjee lamented that his experience did not meet his expectations. "After joining the party, I got no such assignments. Their work culture didn't match with that of the Congress at all...I thought enough is enough...So, after coming back to Delhi...senior leaders (from Congress) asked me indirectly why am I lying low…give it a thought…Then young friend, future of Congress, Rahul (Gandhi), told me to get active," he said."I sought time from senior high command (of Congress), maybe I would be able to meet them in a day or two…If they ask me to join immediately, I would do it. I am absolutely free and ready to contribute...Definitely, if Congress accepts me..."Abhijit Mukherjee has been a two-term MP in the Lok Sabha from Jangipur Lok Sabha seat.

# Ex-House Speaker Nancy Pelosi, other US delegation meet Dalai Lama in Himachal's McLeod Ganj

Former US House Speaker Nancy Pelosi, house foreign affairs committee chairman Michael McCaul, and other members of the congressional delegation arrived at the Dalai Lama's residence on Wednesday to meet with the Tibetan spiritual leader.The delegation visited the Dalai Lama's residence in Himachal Pradesh's McLeod Ganj, with the head of the delegation, Michael McCaul, saying President Joe Biden would soon sign a bill that aims to press China to resolve the Tibet dispute.The Resolve Tibet Act calls on Beijing to resume talks with Tibetan leaders, which have been halted since 2010, to resolve their governance disagreement with China peacefully. The bill aims for the two countries to reach a negotiated settlement regarding Tibet. It also urges China to address the desires of the Tibetan people concerning their historical, cultural, religious, and language identity.Ahead of the meeting of the American delegation with the Dalai Lama, deputy Speaker of Tibetan Parliament-in-exile, Dolma Tsering Teykhang said the visit of the US lawmakers show "Tibet is not alone."On Tuesday, a group of US representatives, including Nancy Pelosi, arrived at Kangra airport in Dharamshala. It also includes Rep Mariannette Miller-Meeks, Speaker Emerita, Rep Gregory Meeks, Rep Nicole Malliotakis, Rep Jim McGovern, and Rep Ami Bera.Officials from the Central Tibetan Administration welcomed the American delegation upon their arrival.Speaking to reporters on Tuesday, McCaul said, "We are very excited to see His Holiness tomorrow to talk about many things, including the Bill we passed out of Congress, which basically says that the United States stands with the people of Tibet."On being asked if Biden would sign the bill, she added, "Yes, he will."The US House of Representatives passed the Resolve Tibet Act, which is now awaiting Biden's signature to become law. This bill challenges Beijing's claim that Tibet has always been part of China and calls on China to stop spreading false information about Tibet's history, people, and institutions, including the Dalai Lama. Additionally, it urges China to initiate discussions with the Dalai Lama and other Tibetan leaders regarding Tibet's governance.US politicians have frequently visited Dharamsala to support the Dalai Lama's efforts to gain international support for preserving the language and culture of Tibet, his homeland nestled in the mountains.The Dalai Lama escaped to India in 1959 following an unsuccessful rebellion against Chinese control in Tibet. Chi-



nese authorities oppose any meetings he holds with officials from other nations.

**China's response**

Beijing, which views the Nobel peace laureate the Dalai Lama as a dangerous "splittist" or separatist, on Tuesday expressed strong concern about the visit and the bill anticipated to be signed by Biden.Foreign ministry spokesperson Lin Jian said, "We ... urge the US to fully recognise the anti-China and separatist nature of the Dalai clique, abide by its commitments on Tibet-related issues, refrain from any form of contact with it, and stop sending erroneous messages. We urge the US side to honour its commitment of recognising Tibet as part of China and not supporting Tibetan independence, and not to sign the above-mentioned bill."Beijing stated that it would take strong actions to protect its sovereignty, security, and development interests.

# More than 300 Egyptian pilgrims die in hajj, most from heat: Diplomats

At least 323 Egyptian pilgrims died during the hajj pilgrimage in western Saudi Arabia, most of them succumbing to heat-related illnesses, two Arab diplomats coordinating their countries' responses told AFP on Tuesday."All of them died because of heat" except for one who sustained fatal injuries during a minor crowd crush, one of the diplomats said, adding that the total figure came from the hospital morgue in the Al-Muaisem neighbourhood of Mecca.At least 60 Jordanians also died, the diplomats said, up from an official tally of 41 given earlier on Tuesday by Amman.The new deaths bring the total reported so far by various countries to 577, according to an AFP tally.The diplomats said the total at the morgue in Al-Muaisem, one of the



biggest in Mecca, was 550.The hajj is one of the five pillars of Islam and all Muslims with the means must complete it at least once.The pilgrimage is increasingly affected by climate change, according to a Saudi study published last month that said temperatures in the area where rituals are performed were rising 0.4 degrees Celsius (0.72 degrees Fahrenheit) each decade.Around 1.8 million pilgrims took part in the hajj this year, 1.6 million of them from abroad, according to Saudi authorities.Each year tens of thousands of pilgrims attempt to perform the hajj without securing official hajj visas in order to save money, a more dangerous undertaking because these off-the-books pilgrims cannot access air-conditioned facilities provided by Saudi authorities along the hajj route.One of the diplomats who spoke to AFP on Tuesday said that the Egyptian death toll was "absolutely" boosted by a large number of unregistered Egyptian pilgrims.Earlier this month, Saudi officials said they had cleared hundreds of thousands of unregistered pilgrims from Mecca ahead of the hajj.Other countries to report deaths during the hajj this year include Indonesia, Iran and Senegal.

# PM Modi's prediction of a post poll market rally comes true as Sensex, Nifty hit record highs

Prime Minister Narendra Modi's prediction of a stock market rally after Lok Sabha elections is coming true with Sensex surging more than 5,000 points since June 4, when the results were declared.In the last nine trading sessions, Sensex and Nifty have hit all-time record highs. This has resulted in investor wealth rising by ?42.4 lakh crore to ?437.24 lakh crore.While campaigning for the Lok Sabha elections, Modi had said that the stock market would hit record highs after election results were declared. "You will see that within one week after June 4, the day election results are to be declared, market participants will get tired.""I can say with confidence that on June 4, as BJP hits record numbers, the stock market will also hit new record highs," he had said.Home Minister Amit Shah also said that investors must buy before June 4 as the stock market will shoot up after the results.Following the elections, the statements by Prime Minister Narendra Modi and Amit Shah became a political issue as Congress leader Rahul Gandhi alleged that the June 4 crash in which investors lost ?31 lakh crore in notional wealth was owing to manipulation in the markets. The Congress demanded a probe by a joint parliamentary committee (JPC) as the Sensex hit record high on June 3 after exit polls but fell the next day.Meanwhile, Morgan Stanley has predicted that the Sensex will hit 82,000 in the next 12 months. It said, "The main benefit to the mar-



ket of the NDA's re-election is policy predictability, which will influence how growth and equity returns pan out in the coming five years. We believe the government is likely to continue focusing on macro stability (i.e., inflation hawkishness) to inform policy."

# Is BJP Leadership Changing In Maharashtra? Here's What Piyush Goyal Said

Union Minister Piyush Goyal has unequivocally ruled out any changes in Maharashtra's leadership despite the Bharatiya Janata Party's (BJP) subpar performance in the 2024 Lok Sabha elections.It has been firmly asserted that the party is focused on developing a strategic plan to secure a victory for the Shiv Sena-BJP-Nationalist Congress Party (NCP) coalition in the upcoming assembly elections, which are slated for later this year.The announcement was made after a critical core group meeting of the Maharashtra BJP, which included significant figures such as party president JP Nadda and Union Home Minister Amit Shah. This meeting, held in New Delhi on Tuesday, was essential for reviewing the party's current stance and future strategies following the disappointing election results, as reported by Hindustan Times.During this meeting, Piyush Goyal reiterated, "No changes in leadership will be made in Maharashtra." This statement came amid swirling rumours and speculations that Rao Saheb Patil might be appointed as the new state president. The meeting also aimed to address widespread speculation about the continuation of the Ajit Pawar-led NCP in the existing ruling alliance.The strategic discussions among BJP leaders centred on ensuring the re-election of the MahaYuti alliance, comprising Shiv Sena, BJP, and NCP, in the upcoming state assembly elections. According to a report by PTI, the meeting included prominent BJP figures such as BL Santosh, Bhupender Yadav, Ashwini Vaishnaw, state BJP leader Chandrashekhar Bawankule, Sudhir Mungantiwar, Chandrakant Patil, Pankaja Munde, Raosaheb Danve, and Vinod Tawde, among others.In the 2024 Lok Sabha elections, the BJP managed to secure only nine seats in Maharashtra, a significant decline from its previous tally of 23 seats in the 2019 elections. In 2019, the BJP-Shiv Sena alliance had won 41 out of the 48 Lok Sabha seats in the state.However, this figure drastically reduced to just 17 seats for the current National Democratic Alliance (NDA) in 2024, with seven seats won



by the Eknath Shinde-led Shiv Sena and one seat by the NCP, as reported by Hindustan Times. Maharashtra's Deputy Chief Minister Devendra Fadnavis had offered to resign from his position within the MahaYuti government, which is composed of Shiv Sena, BJP, and NCP, to devote his efforts to organizing and preparing for the September-October assembly elections.After the meeting, Devendra Fadnavis stated, "A comprehensive blueprint for the upcoming assembly elections has been prepared. This plan outlines how we, along with our MahaYuti alliance partners, will secure a win." The discussions also focused on the BJP's performance in the recent Lok Sabha elections.Fadnavis emphasized that the vote share difference between the ruling MahaYuti and the opposition Maha Vikas Aghadi (MVA) was a slender 0.3 per cent, as per media reports. He noted that the party leaders engaged in an in-depth analysis of the BJP's strengths and weaknesses in the just-concluded elections, aiming to improve their strategies and rectify the shortcomings in future electoral contests.The leadership's commitment to maintaining stability in Maharashtra's political landscape and ensuring a coordinated effort for the forthcoming assembly elections was made clear. The focus is on leveraging the strengths of the alliance while addressing any internal issues that may have contributed to the less-than-expected performance in the Lok Sabha elections. This approach underscores the BJP's dedication to strengthening its political position in Maharashtra through cohesive and strategic planning.

## India Supersedes Pakistan In Nuclear Weapons Race, China Far Ahead: SIPRI Report



A recent report by the Stockholm International Peace Research Institute (SIPRI) highlights the ongoing modernisation and expansion of nuclear arsenals among nine nuclear-armed nations, including India, Pakistan, and China.The report reveals that China has increased its nuclear warheads from 410 in January 2023 to 500 in January 2024, marking a major boost in its arsenal. Meanwhile, India now possesses 172 nuclear warheads, surpassing Pakistan by two warheads, with both countries continuing to develop new nuclear delivery systems.The SIPRI report reveals that Russia and the United States hold the vast majority of the world's nuclear weapons, accounting for 90% of the total. Both nations, along with several others, have deployed new nuclear-capable weapon systems in 2023.Additionally, around 2,100 nuclear warheads, mainly from the US and Russia, remain in a state of high operational alert, with China also likely maintaining some of its warheads on high alert for the first time.The report also notes that India, Pakistan, and North Korea are beginning to follow the US and Russia's example by deploying multiple warheads on ballistic missiles.Hans Kristensen of SIPRI said that China is expanding its nuclear arsenal at a faster rate than any other country."But in nearly all the nuclear-armed states there are either plans or a significant push to increase nuclear forces," Kristensen told PTI.

## Video Of Motivational Speech Given By ACP Chandan Who Arrested Darshan In Murder Case Goes Viral

Girish, DCP (West Division), and Assistant Commissioner of Police Chandan are largely credited for discovering the 'Darshan connection' in Renuka Swamy.After three aides of the actor had surrendered, they would have closed the matter, but their honesty and dedication towards their work led to the arrest of Darshan along with 16 others.While the public applauds their efforts, a video of ACP Chandan has gained traction among viewers. In the video, he delivers a motivational speech to KPSC students.The speech touches upon the challenges faced by Kannada medium students and how he overcame similar hurdles in his own journey. He shares his struggles with English during his engineering days and offers advice to aspiring UPSC and KAS students, encouraging them not to be discouraged by language barriers.Chandan began his career with a diploma, followed by an engineering degree. After serving as a lecturer, he transitioned to the IT industry at Infosys before joining product companies.In 2011, he attempted the KAS exam but fell short of success. Undeterred, he made two attempts at the UPSC and eventually realized his dream of becoming a Deputy Superintendent of Police in 2014.Kannada superstar Darshan, his friend Pavithra Gowda and 15 others have been arrested in connection with the murder case of Renuka Swamy.On the in-



structions of Darshan, Renuka Swamy was kidnapped by the actor's aides from Chitradurga on June 8. He was then taken to a shed owned by the actor's uncle where he was brutally assaulted, leading to his murder.Renuka Swamy had sent obscene messages to Pavithra Gowda which angered Darshan.

# Indians challenge Elon Musk over voting machines

The Tesla CEO's suggestion that devices used for casting ballots can be "hacked" has come under scrutiny in world's largest democracyTesla CEO Elon Musk has triggered backlash in India over his take on electronic voting machines (EVMs). The country of 1.4 billion people recently wrapped up its general election, in which 640 million Indians voted, primarily using EVMs.Musk claimed on Saturday that electronic voting machines should be 'eliminated.''The risk of being hacked by humans or AI, while small, is still too high,' he posted on X (formerly Twitter). He was responding to a post by US presidential candidate Robert F. Kennedy Jr, who had pointed to an Associated Press report suggesting that Puerto Rico's primary elections had experienced voting irregularities related to electronic voting machines. However, Musk's post reignited an old debate in India.'This is a huge sweeping generalization statement that implies no one can build secure digital hardware,'Rajeev Chandrasekhar, who served as minister of state at India's Ministry of Electronics and Information Technology in the last Modi-led government. Chandras ekhar, who is a prominent member of




India's ruling Bharatiya Janata Party (BJP), suggested that devices used in the US may be connected to the internet and would therefore be vulnerable. However, EVMs used in India are 'custom-designed to do a simple job.' These devices are 'isolated' from any network and 'factory programmed controllers that cannot be reprogrammed,' claimed the former minister.Prominent Indian author and retired government officer Sanjay Dixit also joined in the debate, offering $1 million to Musk to prove that the country's voting machines could be hacked. 'If you hack it successfully, give you a million dollars, if you fail, you pay,' Dixit wrote on X.Indian EVMs, which replaced paper ballots in 2004, have triggered intense debate on many occasions, particularly during general elections, when they were blamed for unfavorable results by losing parties.Rahul Gandhi, the leader of the Indian National Congress, the country's largest opposition party, backed Musk's statement, claiming that EVMs in India are a 'black box' that nobody is allowed to scrutinize. India's Election Commission must either ensure complete transparency in relation to the machines and processes, or abolish them, Gandhi said.Akhilesh Yadav, the leader of the Samajwadi Party, a key ally of the Congress, also questioned the credibility of EVMs, and demanded that all future elections should be conducted using ballot papers.Notably, when the BJP lost an election to the Congress-led United Progressive Alliance (UPA) in the past, it also attributed the loss to 'EVM fraud.'In April, India's Supreme Court cautioned against doubting the efficiency of India's voting system, including the reliability of EVMs. The court heard a number of petitions that suggested using paper ballots, citing examples from European countries. In response, Sanjiv Khanna, one of the justices presiding over the case, said: 'We have our own system. It's working well.'

రాయల్ సినిమా




రాయల్ స్పోర్ట్స్

# కల్కి.. మేకర్స్ ఏం చేయాలి మరి?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, క్రియేటివ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ కాంబోలో తెరకెక్కుతున్న కల్కి 2898 ఏడీ మూవీ రిలీజ్ కు కౌంట్ డౌన్ మొదలైంది. మరో 7 రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. నాగ్ అశ్విన్ క్రియేట్ చేసిన కల్కి ప్రపంచాన్ని చూసేందుకు వరల్డ్ వైడ్ గా ఉన్న సినీ ప్రియులతో పాటు ప్రభాస్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఉన్నారు. సినిమాపై కూడా వేరే లెవెల్ లో అంచనాలు పెట్టుకున్నారు. అయితే అంచనాలు భారీ స్థాయిలో ఉన్నా.. ఉన్న ప్రమోషన్స్ మాత్రం అనుకున్న స్థాయిలో జరగడం లేదు. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన పోస్టర్లు, గ్లింప్స్, ట్రైలర్ మంచి రెస్పాన్స్ దక్కించుకున్నా.. ఎక్స్పెక్ట్ చేసిన హైప్ క్రియేట్ అవ్వలేదు. ఫస్ట్ సింగిల్.. తెలుగు ఆడియన్స్ కు పెద్దగా ఎక్కలేదు. కానీ సినిమాపై ఉన్న అంచనాలు మాత్రం అలాగే ఉన్నాయి. ఇకనైనా మేకర్స్ పెద్ద ఎత్తున ప్రమోషన్స్ చేయాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. ఇక నేడు ముంబైలో ప్రీ లాంచ్ ఈవెంట్ గ్రాండ్ గా జరగనుంది. ఇప్పటికే మూవీ టీమ్ ముంబై చేరుకుంది. ఈ వేడుకలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె, దిశా పటానీ, నిర్మాతలు అశ్వనీదత్, స్వప్నా దత్, ప్రియాంక దత్, దర్శకుడు నాగ్ అశ్విన్ సహా టీమ్ అంతా పాల్గొంటారు. దీంతో ఈ ఈవెంట్ తో మేకర్స్ బీటౌన్ లో భారీ బజ్ క్రియేట్ చేయాల్సి ఉంది. ఇదే సరైన అవకాశం అనే చెప్పాలి. నిన్న మేకర్స్ రిలీజ్ చేసిన కల్కి ఎపిసోడ్ -1 ప్రీ లూడ్ వీడియో మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. మరిన్ని ఎపిసోడ్స్ విడుదల అవ్వాల్సి ఉంది. వాటితో భారీ హైప్ క్రియేట్ చేయాలి

# శ్రీమతి గారితో 'లక్కీ భాస్కర్'.. ఓ ప్రేమ గొడవ




మలయాళ సూపర్ స్టార్ దుల్కర్ సల్మాన్ కు తెలుగులో కూడా మంచి క్రేజ్ అందుకుంటున్న విషయన్ తెలిసిందే. ఇక అతని కొత్త చిత్రం "లక్కీ భాస్కర్" రెండు భాషల్లో ఒకేసారి రూపొందుతోంది. ఈ సినిమా నుంచి "శ్రీమతి గారు" అనే మొదటి పాట విడుదలైంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్నారు. "మహానటి" "సీతా రామం" వంటి హిట్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న దుల్కర్, ఈసారి మరింత విభిన్నమైన పాత్రలో ప్రేక్షకులను ఆకట్టుకోబోతున్నారు. "లక్కీ భాస్కర్"లో దుల్కర్ సల్మాన్ బ్యాంక్ క్యాషియర్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ పాత్రలో ఆయన కొత్త అవతారంలో కనిపించనున్నారు. గతంలో ఎన్నడూ చూడని ఈ పాత్రలో ఆయనకు టీజర్ ద్వారా మంచి స్పందన లభించింది. ఈ చిత్రం నుంచి జూన్ 19న విడుదలైన మొదటి పాట "శ్రీమతి గారు" మెలోడీగా ఎంతో ఆకట్టుకుంటోంది. జి.వి. ప్రకాష్ కుమార్ స్వరపరిచిన ఈ పాట, వినసొంపైన వయోలిన్, ఫ్లూట్ మెలోడీలతో మిళితమై ఉంది. స్వీట్ ట్యూన్ తో ప్రేక్షకుల హృదయాలను తాకింది. విశాల్ మిశ్రా మరియు శ్వేతా మోహన్ ఈ పాటను చక్కగా ఆలపించారు. "శ్రీమతి గారు" పాటలో శ్రీమణి అందించిన సాహిత్యం, అర్థవంతమైన పదాలతో అనుభూతిని కలిగిస్తుంది. భర్త, భార్య మధ్య ఉన్న ప్రేమను మరియు వైవాహిక జీవితంలో ఎదురయ్యే తీయని తగాదాలను చక్కగా ఆవిష్కరించిన ఈ పాట, ప్రేక్షకుల మనసులను దోచుకుంటుంది. "కోపాలు చాలండి శ్రీమతి గారు.. కొంచెం కూల్ అవ్వండి మేడం గారు" వంటి పదాలు ఈ పాటను అందరికి నచ్చేలా చేస్తాయి. "లక్కీ భాస్కర్" చిత్రంలో దుల్కర్ సరసన మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. 1980-90 ల కాలంలో సాధారణ బ్యాంక్ క్యాషియర్‌గా ఉన్న ఒక వ్యక్తి అసాధారణ విజయాన్ని ఎలా సాధించాడనే కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కింది. ఈ చిత్రానికి నిమిష్ రవి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, బంగ్లాన్ ఆర్ట్ డైరెక్టర్ గా, మరియు నవీన్ నూలి ఎడిటర్‌గా పని చేస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మాణంలో ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ పాన్ ఇండియా చిత్రం తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ మరియు హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# క్రిస్టియానో రొనాల్డోకు ధోనీతో పోలిక.. ఫ్యాన్స్ రియాక్షన్ ఇదే



ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ క్రీడాకారుల జాబితాలో పోర్చుగల్ స్టార్ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రొనాల్డో పేరు ముందుంటుంది. ఈ స్టార్ ఫుట్‌బాలర్ యూరో కప్‌లో ఆడటానికి సిద్ధమవుతున్నాడు. ఈ తరుణంలో ఫిఫా ప్రపంచకప్ ఒక ఆసక్తికర పోస్టు చేసి భారత క్రికెట్ అభిమానుల దృష్టిని ఆకర్షించింది. టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీతో క్రిస్టియానో రొనాల్డోను పోల్చుతూ ఫిఫా వరల్డ్ కప్ తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఆసక్తికరమైన పోస్టు చేసింది. రొనాల్డో ఫొటోను పోస్టు చేస్తూ 'తలా ఫర్ ఎ రీజన్ 7' అనే వ్యాఖ్యను జత చేసింది. దీంతో ఆ పోస్టుకు భారత అభిమానుల నుంచి విశేష స్పందన వస్తోంది. చాలామంది నెటిజన్లు లైక్‌లు కొడుతూ తమ మద్దతు తెలుపుతున్నారు. సీఎస్కే అభిమానులతోపాటు ఇండియన్ ఫ్యాన్స్ కొంతకాలం నుంచి ధోనీని 'తలా ఫర్ ఏ రీజన్' అని పిలుచుకుంటున్నారు. తమిళంలో దీని అర్థం 'లీడర్ ఫర్ ఏ రీజన్'. భారత క్రికెట్, సీఎస్కే తరపున ధోనీ సాధించిన ఎన్నో గొప్ప విజయాలను గుర్తుచేసుకుంటూ ఫ్యాన్స్ ఈ నినాదాన్ని బయటకు తీసుకొచ్చారు. ఈ నినాదానికి ఉన్న క్రేజ్‌ను గుర్తించిన ఫిఫా రొనాల్డో ఫొటోతో ఆ వ్యాఖ్యను సోషల్ మీడియాలో పోస్టు చేసి భారత అభిమానుల మనసులను దోచుకుంది. ప్రస్తుతం భారత్‌లో ఫుట్‌బాల్‌కు పరిమిత సంఖ్యలోనే అభిమానులున్నారు. ఇలాంటి పోస్టుల ద్వారా ఇండియన్ ఫ్యాన్స్‌ని ఫుట్‌బాల్ వైపు ఆకర్షించడానికి ప్రయత్నిస్తోంది ఫిఫా. మరో ఇంట్రెస్టింగ్ పాయింట్ ఏంటంటే.. ధోనీలానే రొనాల్డో కూడా 7 నంబర్ జెర్సీని వాడతాడు.

# శర్వా కోసం ఏజెంట్ పాప.. ఎంత అందంగా ఉందో..




శర్వానంద్ కెరీర్ ప్రస్తుతం గోల్డెన్ ఫేజ్‌లో కొనసాగుతోంది. వరుస క్రేజీ ప్రాజెక్టులతో ఆయన బిజీగా ఉన్నారు. ఇటీవలే విడుదలైన మనమే సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న శర్వా, ఇప్పుడు తన 37వ చిత్ర షూటింగ్‌లో పాల్గొంటున్నారు. సెన్సేషనల్ హిట్ సమజవరగమన చిత్రంతో ప్రేక్షకుల మనసులను దోచుకున్న రామ్ అబ్బరాజు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. రామబ్రహ్మం సుంకర, అనిల్ సుంకర ఏకే ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై, అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ఏజెంట్ హీరోయిన్ శర్వానంద్ కు జోడిగా కనిపించబోతోంది. నిత్యా పాత్రలో ఆమె నటించనున్నట్లు క్లారిటీ ఇచ్చారు. సాక్షి వైద్య మొదట్లో సోషల్ మీడియా ద్వారా మంచి ఫేమ్ అందుకుంది. అనంతరం ఏజెంట్ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగు పెట్టిన అమ్మడు ఇప్పుడు తన అందంతో మరిన్ని అవకాశాలు అందుకుంటోంది. ఇక శర్వానంద్37వ సినిమాలో ఆమె కీలకమైన పాత్రలో కనిపించనుందట. ఆమె పుట్టినరోజు సందర్భంగా స్పెషల్ స్టిల్ కూడా రిలీజ్ చేశారు. సాక్షి వైద్య ఈ సినిమాలో ఆర్కిటెక్ట్‌గా కనిపించబోతున్నారు. ఇది పూర్తిగా ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా రూపొందుతోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ చిత్ర షూటింగ్ వేగంగా జరుగుతోంది. ఇక ఈ చిత్రానికి విశాల్ చంద్ర శేఖర్ సంగీతాన్ని అందిస్తున్నారు, గ్నాన శేఖర్ వి.ఎస్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు వహిస్తున్నారు. భాను బొగవరపు కథ రాయగా, నందు సావిరిగానా డైలాగ్‌లు రాశారు. బ్రహ్మ కదలి ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. అజయ్ సుంకర సహ-నిర్మాతగా, కిషోర్ గరికిపాటి ఎక్స్-ప్రొడ్యూసర్‌గా ఉన్నారు. ఇతర నటీనటుల వివరాలను త్వరలో ప్రకటించనున్నారు. సాక్షి వైద్య గతంలో కొన్ని చిత్రాల్లో నటించి, మంచి గుర్తింపు అందుకుంది. ఈ ప్రాజెక్ట్ ఆమె కెరీర్‌లో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని మేకర్స్ చెబుతున్నారు. శర్వానంద్తో జోడిగా ఆమె నటన, కెమిస్ట్రీ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటుందని అనుకుంటున్నారు. ఇకపోతే, శర్వానంద్ ఈ చిత్రంలో తన మునుపటి పాత్రలతో పోలిస్తే కొత్త తరహా పాత్రలో కనిపించనున్నాడు. కుటుంబ సంబంధాలు, ప్రేమ కథతో మిళితమైన ఈ సినిమా ప్రేక్షకుల హృదయాలను తాకే విధంగా రూపొందిస్తున్నారు. మరి సాక్షి వైద్య కొత్త పాత్రలో ఎలా మెప్పిస్తుందో, శర్వానంద్‌తో ఆమె జోడీ ప్రేక్షకులకు ఎంతవరకు నచ్చుతుందో చూడాలి.

# 20 రోజుల్లో మెగా పవర్ స్టార్ కి రిలీఫ్!



ఆర్సీ 16 సెట్స్ కి ఎప్పుడెప్పుడు వెళ్దామా? అని మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఎంతో ఎగ్జైట్ మెంట్ తో ఎదురు చూస్తున్నాడు. అంతగా ఆ కథకి చరణ్ కనెక్ట్ అయ్యాడు. %-%గేమ్ ఛేంజర్%-% నుంచి శంకర ఎప్పుడు రిలీవ్ ఇస్తాడా అని ఎంతో ఆశగా ఎదురు చూస్తోన్న సమయం కూడా ఇదే. షూట్ డిలే అవ్వడం కూడా చరణ్ లో అసంతృప్తికి మరో కారణం కూడా అనుకోండి. అయితే ఇప్పుడా అసంతృప్తికి, చరణ్ ఎగ్జైట్ మెంట్ కి తెర పడే సమయం దగ్గర పడింది. ఇంకా 20 రోజుల్లో చరణ్ గేమ్ ఛేంజర్ షూటింగ్ నుంచి రిలీవ్ అయిపోతాడు. ఇప్పటికే షూటింగ్ ముగింపు దశకు చేరుకున్న సంగతి తెలిసిందే. చరణ్ పై ఇంకా కేవలం 20 రోజుల షూట్ మాత్రమే మిగిలి ఉందని చిత్ర వర్గాల సమాచారం. ఆయనపై సోలో షూట్ 5 రోజులు, ఇతర నటీనటులతో కలిసి పనిచేయాల్సింది 15 రోజులు మాత్రమే ఉందిట. మొత్తంగా 20 రోజులు గేమ్ ఛేంజర్ సెట్స్ కి చరణ్ హాజరైతే సరిపోతుంది. ఆ తర్వాత మళ్లీ డబ్బింగ్ పనుల్లోనే చరణ్ అవసరం ఉంటుంది. అంతవరకూ చరణ్ తో శంకర్ కి ఎలాంటి పని ఉండదన చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం గేమ్ ఛేంజర్ షూటింగ్ హైదరాబాద్ లోనే జరుగుతోంది. రామ్ చరణ్ కూడా హాజరవుతున్నాడు. కాబట్టి చరణ్ ఇప్పుడు బుచ్చి బాబు సినిమాకి డేట్లు ఎలాంటి సందేహం లేకుండా కేటాయించొచ్చు. ఎలా లేదన్నా జులై నుంచి చరణ్ బుచ్చిబాబు ప్రాజెక్ట్ ని పట్టాలెక్కించొచ్చు. బుచ్చిబాబు కూడా సిద్దంగానే ఉన్నాడు. మరోవైపు హీరోయిన్ గా జాన్వీ కపూర్ కూడా ఎంపికైంది. ఆ విషయంలో తర్జన భర్జన పడాల్సిన పనిలేదు. చరణ్ క్లారిటీగా డేట్లు ఇచ్చేస్తే బుచ్చిబాబు ఓ ప్లానింగ్ ప్రకారం ముందుకెళ్లిపోతాడు. దర్శకుడిగా బుచ్చికిది రెండవ సినిమా. ఓ పెద్ద స్టార్ తో పనిచేయడం కూడా ఇదే తొలిసారి. రెహమాన్ లాంటి సంగీత దిగ్గజాన్ని కూడా బుచ్చిబాబు హ్యాండిల్ చేస్తున్నాడు. కాబట్టి చరణ్ తో అసౌకర్యానికి గురయ్యే ఛాన్స్ లేదు. చరణ్ దర్శకుల హీరో, వాళ్లకి కావాల్సిన అన్ని రకాల స్వేచ్ఛని చరణ్ కల్పిస్తాడు.

# ఆ హక్కు ఎవరికీ లేదు.. హారిస్ రవూఫ్‌కు పాక్ ఆటగాళ్ల మద్దతు



పాకిస్థాన్ ఫాస్ట్‌బౌలర్ హారిస్ రవూఫ్ అమెరికాలో ఓ అభిమానితో గొడవపడిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన విషయం తెలిసిందే. టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్ పేలవ ప్రదర్శనతో గ్రూప్ దశలోనే నిష్క్రమించడంతో జట్టు ప్రదర్శనపై ఓ అభిమాని రవూఫ్‌ను నిలదీశాడు. దీంతో ఆగ్రహించిన రవూఫ్.. ఆ అభిమాని మీదికి దూసుకెళ్లాడు. రవూఫ్ భార్యతోపాటు సమీపంలో ఉన్న వేరే వ్యక్తులు అతడిని నిలువరించాలని చూశారు. ఆ అభిమాని భారతీయుడంటూ రవూఫ్ అరుస్తుంటే.. తాను పాకిస్థానీనే అని అతను చెప్పాడు. అభిమాని మీద దాడి చేయబోతున్న రవూఫ్‌ను చుట్టూ ఉన్న వాళ్లు అతికష్టం మీద ఆపారు. ఈ ఘటనపై పాకిస్థాన్ క్రికెటర్ మహ్మద్ రిజ్వాన్ స్పందిస్తూ రవూఫ్‌కు మద్దతుగా నిలిచాడు." హారిస్ రవూఫ్‌ను అగౌరవపరిచిన వ్యక్తి పాకిస్తాన్‌వాడా, భారత్‌కు చెందినవాడా అనేది అప్రస్తుతం. ఇక్కడ ముఖ్యమైన విషయం ఏమిటంటే ఆ వ్యక్తికి (అభిమాని) విలువలు, సంస్కారం లేవు. ఏ వ్యక్తినైనా అగౌరవపరిచే హక్కు ఎవరికీ లేదు. ముఖ్యంగా వారి కుటుంబసభ్యుల ముందు. ఇలాంటి దుర్మార్గపు ప్రవర్తనకు స్వస్తి పలకాలి. ఈ రోజుల్లో సహనం, గౌరవం, కరుణ చాలా అరుదుగా కనిపిస్తున్నాయి" అని మహ్మద్ రిజ్వాన్ ఎక్స్ (ట్విటర్)లో రాసుకొచ్చాడు. పాక్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది, ఆ జట్టు ఫాస్ట్ బౌలర్ షహీన్ అఫ్రిది కూడా హారిస్ రవూఫ్‌కు మద్దతుగా నిలిచారు. అభిమానులు ఇలాంటి చర్యలకు దిగడం ఆమోదయోగ్యం కాదన్నారు. ఏ వ్యక్తి కూడా ఇతరులతో ఇలా వ్యవహరించొద్దన్నారు. పీసీబీ ఛైర్మన్ మొహసీన్ నక్వీ కూడా రవూఫ్‌కు బాసటగా నిలిచారు. 'ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాను. మా జట్టు ఆటగాళ్లపై ఇటువంటి చర్యలు ఏమాత్రం ఆమోదయోగ్యం కావు. ఇలాంటి వాటిని మేం సహించబోము. ఈ విషయంతో ప్రమేయం ఉన్నవారు వెంటనే హారిస్ రవూఫ్‌కి క్షమాపణలు చెప్పాలి. లేనిపక్షంలో బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని మొహసీన్ నక్వీ ఎక్స్‌లో పోస్టు పెట్టాడు.

**నా కుటుంబం జోలికి వస్తే ఊరుకోను**

అభిమానితో గొడవపై రవూఫ్ ట్విట్టర్లో వివరణ ఇచ్చాడు. తన కుటుంబం గురించి మాట్లాడినందుకే తాను ఆ వ్యక్తితో గొడవపడినట్లు అతను చెప్పాడు. "ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల్లోకి తీసుకురావాలనుకోలేదు. కానీ వీడియో బయటికి వచ్చింది కాబట్టి ఏం జరిగిందో చెప్పాలనుకుంటున్నా. మేం ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవాలి. మాకు మద్దతుగా నిలవొచ్చు లేదా విమర్శించొచ్చు. కానీ నా తల్లిదండ్రులు, కుటుంబం జోలికివస్తే స్పందించకుండా ఉండలేను" అని రవూఫ్ 'ఎక్స్'లో పేర్కొన్నాడు.

# మాస్ హీరోలు.. ఇద్దరు ఒకేలా..



టాలీవుడ్ ఫస్టాఫ్ లో ఈసారి పెద్దగా సినిమాల సందడే కనిపించలేదు. సంక్రాంతి తర్వాత పెద్ద హీరోల చిత్రాలే రిలీజ్ కాలేదు. నాగార్జున, మహేష్ బాబు, వెంకటేష్.. తన సినిమాలతో పెద్ద పండక్కి వచ్చారు. ఆ తర్వాత ఎన్నికలు, ఐపీఎల్ వల్ల రిలీజ్ కావాల్సిన జూనియర్ ఎన్టీఆర్ దేవర, ప్రభాస్ కల్కి పోస్ట్ పోన్ అయ్యాయి. త్వరలో రిలీజ్ అయ్యేందుకు సిద్ధమవుతున్నాయి. ఇక 2024 సెకండాఫ్ లో వరుసగా సినిమాలు రానున్నాయి. జూన్ 27వ తేదీన కల్కి 2898 ఏడీ మూవీ ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఆ తర్వాత స్వాతంత్ర్య దినోత్సవం, వినాయక చవితి, దసరా, క్రిస్మస్ టార్గెట్ గా పలు సినిమాలు షెడ్యూల్ అయ్యాయి. సేఫ్ డేట్ చూసుకుని మిగతా సినిమాలు కూడా రెడీ అవుతున్నాయి. అయితే ఇప్పటికే సెట్స్ పై ఉన్న వివిధ మూవీలు రిలీజ్ డేట్ ను షెడ్యూల్ చేసుకునేందుకు చూస్తున్నాయి. వాటిలో రవితేజ మిస్టర్ బచ్చన్, బాలకృష్ణ %చీదీఖ% 109 సినిమాలు ఉన్నాయి. స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్ దర్శకత్వంలో రవితేజ మిస్టర్ బచ్చన్ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ రైడ్ మూవీకి రీమేక్ కు తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మాస్ మహారాజా ఇన్ కమ్ టాక్స్ ఆఫీసర్ రోల్ లో కనిపించనున్నారు. ఇటీవల మేకర్స్ రిలీజ్ చేసిన షో రీల్ మంచి రెస్పాన్స్ అందుకుంది. రవితేజ తన మాస్ స్వాగ్ తో అలరించారు. హరీష్ శంకర్ మార్క్ క్లియర్ గా కనిపించింది. కొన్ని నెలలుగా ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది ప్రస్తుతం షూటింగ్ చివరి దశకు చేరుకుంది. దీంతో మేకర్స్ ఈ ఏడాదే సినిమాను విడుదల చేయాలని చూస్తున్నారు. సెప్టెంబర్ లేదా అక్టోబర్ లో రిలీజ్ డేట్ కోసం సెర్చ్ చేస్తున్నారట. మరోవైపు, హ్యాట్రిక్ హిట్లతో ఫుల్ జోష్ లో ఉన్న సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ.. ప్రస్తుతం బాబీ దర్శకత్వంలో %చీదీఖ% 109 సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల మేకర్స్ రిలీజ్ చేసిన గ్లింప్స్ కు ఆడియన్స్ నుండి సాలిడ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా షూటింగ్ సగాని కిపైగా పూర్తైనట్లు తెలుస్తోంది. దీంతో నిర్మాత నాగవంశీ.. 2024లోనే మూవీని విడుదల చేయాలని చూస్తున్నారు. దసరాకు రిలీజ్ అవుతుందని టాక్ వినిపించినా.. ఇంకా ఖరారు చేసుకోలేదు. ఇప్పుడు సరైన హాలీడే డేట్ కోసం మేకర్స్ చూస్తున్నట్లు ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. మరి మిస్టర్ బచ్చన్, 109 సినిమాలు ఎప్పుడు రిలీజ్ అవుతాయో? ఎలాంటి హిట్ అవుతాయో చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com